నవయుగ

ఆంధ్రయువజన ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 | 1948 జూలై 20 | సంచిక 10

వీరవనితల జన్మభూమి తెలంగాణ

చిన్న చిన్న మిలటరీదళాలు, గెరిల్లాదళాలు ఏర్పరచుకుని తెలంగాణ ప్రజలు రజాకార్ల రాక్షసకృత్యాలను, పోలీసుల ఘాతుకకృత్యాలను యెదిరించి పోరాడుతున్న వీరగాథలనేకం మీరువిన్నారు. నైజాం నాజీ ముష్కరుల పాలననుండి 2500 గ్రామాలను విముక్తం చేసి ప్రజాస్వామ్యం వైపు తెలంగాణ ప్రజలు పురోగమించుతున్న గాథలనుగూర్చి కూడ విన్నారు.

తెలంగాణ ప్రజలు సాగించుతున్న పోరాటం సులభమైనది కాదు, అది ఘోర ప్రమాదాలతో, భయంకర కష్టాలతో కూడిన సంకుల సమరం. స్వాతంత్ర్యంకొరకు తెలంగాణ రైతులు అనంత త్యాగాలతో సాగిస్తున్న భీషణ సంగ్రామం. వారి వీరోచిత పోరాటం వర్ణనాతీతమైనది. పెద్దపెద్ద మిలటరీదళాలు, రజాకార్ల రాక్షసమూకలు, సాయుధులైన గూండాలు కలసి ఒక్కుమ్మడిగా గ్రామాలపై దాడిచేస్తారు. గ్రామాలకు గ్రామాలను పరశురామప్రీతి చేస్తారు. ప్రజల ఆస్తిపాస్తులను దోచుకుంటారు. ప్రజలు గ్రామాలను వదలి వెళ్ళవలసి వస్తుంటుంది.

స్త్రీలు అతిదారుణంగా హింసించబడుతున్నారు. స్త్రీల మానభంగాలు, శిశుహత్యలు ఆ రాక్షసమూకల నిత్యకృత్యాలయ్యాయి. పోయిన ఆగష్టు 15 నుండి మార్చి 1 వ తేదీకి 6940 యిళ్ళు తగలపెట్టబడ్డాయి. 4698 మంది అరెస్టు చెయ్యబడ్డారు. 17 గురు స్త్రీలు హత్యచెయ్యబడ్డారు. 41 మంది గాయపడ్డారు. 20 వేలకు పైగా స్త్రీ పురుషులు దారుణంగా హింసించబడ్డారు. అయినా తెలంగాణ ప్రజలు చలించలేదు. తెలంగాణ వీరవనితలు వెనుకంజవేయడంలేదు. తెలంగాణ వీరులతో పాటు తెలంగాణ వీరవనితలుకూడ అగ్రశ్రేణిలో నిలబడి పోరాటాన్ని ముందుకు తీసుకుపోతున్నారు.

తమ స్వాతంత్ర్య సమరంలో తెలంగాణ స్త్రీలు ఒక నూతనాధ్యాయాన్ని తెరచారు. ఒక నూతన సాంప్రదాయాన్ని సృష్టించారు. "క్విట్ కాశ్మీర్" ఉద్యమం రోజుల్లో కాశ్మీరు స్త్రీలు యేవిధంగా "డోగ్రారాజు నశించాలి" అంటూ వూరేగింపులు, సమావేశాలు జరిపే వారో మనకు గుర్తువుంది. అయితే తెలంగాణ స్త్రీలు తమ కాశ్మీరు సోదరీ మణులకంటె ఒక అడుగుముందుకు వెళ్ళారు. నైజాం నాజీ పరిపాలన అంతమొందించేందుకు తెలంగాణ ప్రజల సాగించుతున్న సంకుల సమరంలో తెలంగాణ స్త్రీలు పురుషులతో బాటు ముందుండి వీరోచితంగా పోరాడుతున్నారు. రైతు స్త్రీలు చిన్నచిన్న రక్షణదళాలుగ యేర్పడ్డారు. వీరికి డ్రిల్లు నేర్పబడుతుంది.

మిగతా (15వ పేజీలో)



సంపాదకీయం

మాతృభాషలో విద్య గరపాలి

నూతన విద్యాప్రణాళికల ఫేసుతో నేటి సెకండరీ విద్యావిధానంలో కొన్ని మార్పులుచేయబడ్డాయి రాష్ట్రప్రభుత్వం సెకండరీ విద్యావిధానదశలో ప్రాంతీయ భాషనే ఉపయోగించి విద్యాభోధన జరపాలిగాని, మరి ఏయితర భాషను ఉపయోగించరాదని నిర్ణయించింది.

మద్రాసు ప్రభుత్వం యీ నిర్ణయాన్ని రాష్ట్రంలో మైనారిటీలుగా యున్న వివిధ ప్రజల భాషా, విజ్ఞాన వికాసాలను దెబ్బగొట్టే సూత్రమని మొదటిలోనే మేం విమర్శించాం. మా యీ విమర్శన కాలంగడచినకొద్దీ సక్రమమైనదని రుజువయింది. విద్యాభోధన ప్రాంతీయ భాషలో జరగాలన్న నిర్ణయంతో మద్రాసులోను, తమిళ జిల్లాలలోను మైనారిటీగా యుంటున్న ఆంధ్రులకు తమ మాత్రభాషయైన తెలుగులో విద్యనేర్చుకునే హక్కు తొలగింప బడునని హెచ్చరించాం. ప్రజాందోళనతో విద్యా మంత్రి మైనారిటీలకు తగిన సంఖ్యలో యున్న చోట్ల వారి మాతృభాషలో విద్యనేర్చుకొనే సౌకర్యాలు కల్గింప బడుతాయని హామీ యిచ్చినా, ప్రభుత్వ మంగీకరించిన విద్యా సూత్రం కాంగ్రెస్ నాయకులే మైనారిటీల విద్యా సౌకర్యములపేర రాష్ట్రద్వేషాలను రెచ్చగొట్టుటకు ఉపయోగించుకొనుటకు తప్పదని స్పష్టపర్చాం. నూతన సంవత్సరానికి విద్యాలయాలు తెరవడంతో తమిళ మెజారిటీ భాగాలయిన మద్రాసు పట్టణం; తమిళ జిల్లాలలో ఆంధ్ర విద్యార్థులను ఎదుర్కొనిన సమస్యలు మా వెనుకటి హెచ్చరిక నూటికి నూరుపాళ్ళు నిజమని స్పష్టపర్చింది.

ప్రభుత్వం నూతన విద్యా సంవత్సర ఆరంభంనుండి అన్ని విద్యాలయాలలో ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగాలని నిర్ణయించడంలో - యీ ఆజ్ఞను విద్యాలయాలను నడుపుతున్న రాష్ట్ర దురభిమానులు వీలుగా తీసుకొన్నారు. మద్రాసు పట్టణంలోను, మరికొన్ని యితర ప్రాంతాలలోను అచ్చట మెజారిటీ ప్రజల భాష తమిళమగుటచేత; ఇంతవరదాకా అనేక విద్యాలయాలలో ఆంధ్ర విద్యార్థులకు మాతృభాషలో విద్యనేర్చుకొనే సౌకర్యములు యున్నవాటినిగూడ రద్దుజేయ ప్రారంభించారు. ఆంధ్రభాషమీద యీ దాడిని ప్రభుత్వఆజ్ఞనుజూపి, తగినంత మంది తెలుగు విద్యార్థులు యీ తరగతులకు హాజరవుటలేదని ప్రకటించి మరుగుపర్చ ప్రయత్నించారు. ఆంధ్రుల విజ్ఞానంపై ప్రారంభించిన యీ దండయాత్ర వెనుక విద్యా మంత్రి ప్రోత్సాహంగూడయున్నదని తెలుస్తున్నది తద్వారా మైనారిటీల భాషా రక్షణకు కంకణం కట్టుకొంటామని వెనుక ప్రభుత్వంజేసిన వాగ్దానాలన్నీ గాలికి వదలబడ్డాయి. మంత్రులనుండి, కాంగ్రెసు నాయకులవరకు ప్రాంతీయ భాషలో విద్యను గరపడమనే సూత్రాన్ని మరింత రాష్ట్రద్వేషములను రెచ్చగొట్టుటకు, మైనారిటీలకు మరింత అన్యాయాన్ని జరుపుటకు మాత్రమే ఉపయోగించుకొన్నారు

మద్రాసునగరంలోనే, మంత్రుల కళ్ళ ముందరే తాము నిర్ణయించిన తప్పుడు సూత్రం పేరుతో ఆంధ్రజాతికి అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం ముక్కుమూసుక కూర్చుంది. ఆంధ్రప్రజలు - ముఖ్యంగా ఆంధ్ర పత్రికలు యీ సమస్యపై గగ్గోలు పెట్టిన తర్వాతనే ప్రభుత్వయంత్రం కదిలింది. ప్రధాని పత్రికా విలేఖరులతో చర్చించుతూ తెలుగు తొలగించబడిన విద్యాలయాలలో తిరిగి ప్రారంభింప బడునని హామీమాత్రం ఇచ్చుట జరిగింది కాని మద్రాసులాంటి పట్టణంలో మొత్తం జనాభాలో నూటికి 33 గురు ఆంధ్రులున్నారు అయినా తెలుగులో విద్య గరుపు విద్యాలయాలు చాల తక్కువ. ఆంధ్రవిద్యార్థుల అవసరాలను తీర్చునట్లు తగినన్ని స్కూళ్ళలో తెలుగులో విద్యాబోధన జరుపు శిక్షణను ప్రారంభిస్తామని గాని అసలు తెలుగులో చదువుకొనే సౌకర్యం లేక పరాయిభాషలలో చదువుకొంటూ నానాయిబ్బందులను పడుచున్న తమిళజిల్లాలలోని ఆంధ్ర మైనారిటీలకు గూడ తెలుగులో విద్య నేర్చుకొనే సౌకర్యం కలిగింపబడునన్న హామీగాని ప్రధాని స్పష్టపర్చలేదు.

అంటే ఈనాటికి అధికారంలోయున్న కాంగ్రెస్ నాయకులు తమ అనాలోచిత సూత్రాల ప్రమాదాన్ని గుర్తించి వాటిని సవరించుకొనుటకు ముందుకు వచ్చుట లేదు ప్రాంతీయభాషలో విద్యగరుపుట పేరుతో మైనారిటీల విజ్ఞానాభివృద్ధికి జేస్తున్న హానిని గుర్తించి ఈ తప్పిదాన్ని సరిజేయుటకు మాతృభాషలో విద్య గరపాలనే సక్రమ సూత్రాన్ని అమలుపర్చుటకు తిరస్కరిస్తున్నారు పైపెచ్చు ప్రభుత్వము యీ అశాస్త్రీయ సూత్రంతో మైనారిటీల విజ్ఞానాభివృద్ధికి పెడుతున్న ఆటంకములను తమ ముఠాతగువులాటలకు ఉపయోగించుకొంటూ రాష్ట్రద్వేషాలను రెచ్చగొట్టి తమ ప్రభుత్వ ప్రజావ్యతిరేక స్వభావాన్ని ప్రజలుముందు దాచిపెట్టుటకు కృషిజేస్తున్నారు.

మాతృభాషలోనే విద్యగరపవలయును అనెడి ప్రధాన సూత్రమును వ్యతిరేకించుతూ ప్రభుత్వం కొన్ని కుంటిసాకులు చెబుతుంది. 'మాతృభాషలో విద్యాబోధనా సూత్రాన్ని అంగీకరించిన ఆంధ్రదేశములో ముస్లిములు ఉరుదు తమ మాతృభాష అంటున్నారు. గనుక వారికి ఉరుదులో విద్యగరపాలని; అలాగే కొద్దిమంది మైనారిటీ ప్రజలున్నను వారికి వారి మాతృభాషలో విద్యగరపాలి. ఇట్లయిన ప్రభుత్వం విద్యాలయాలను నిర్వహించుట అసాధ్య, మని ప్రభుత్వం ప్రకటించుతుంది. మాతృభాషలో విద్యాబోధన జరపాలనే సూత్రాన్ని అంగీకరించిన ప్రభుత్వం నిర్వహణలో వచ్చే యిబ్బందులను ఎత్తిపుతూ మైనారిటీల విద్యా, విజ్ఞానాలకు తీరని అపచారం జేస్తుంది.

ఆంధ్రదేశములోని ముస్లిములు తెలుగు తమ మాతృభాషయని గుర్తించే జాతీయ చైతన్యం వారిలో అభివృద్ధికానిదే; వారికి

(మిగతా 12 వ పేజీలో)

చైనా విప్లవ సృష్టి

అన్నదాత 'లీ'

అన్నా లూయీ స్ట్రాంగ్

చిరునవ్వు నవ్వుతూ హుషారుగా కూర్చున్నాడు లీ. అది యీనాన్‌లో కొండ తొలిచిన గది. నేను మొదటిసారిగా ('లేబర్ హీరో') శ్రామికవీరుడు లీని చూసేందుకు ఎంత ఆతురత పడ్తున్నానో, అతనూ మొదటిసారిగా ఒక అమెరికన్ దేశస్థురాలిని కలుసుకునేందుకు అంతగా తపించినట్లున్నాడు నేను విముక్త సర్వసైన్యాధికారి చూటేతో ఇంటర్‌వ్యూ కోరాను. ఆయన అప్పుడే నన్నివాన్ సహకార వ్యవసాయక్షేత్రాన్నుంచి వచ్చాడు. చూసుకోవలసిన తొందర పనులతో తానుగా మాట్లాడలేక ఇంకొర్ని పంపుతున్నానని ఫోనులో చెప్పాడు. "మాదేశంలో శ్రామికవీరుడుగా పేరు పొందినతను, నాతో ఉన్నాడు. అతనిని నీ దగ్గరికి పంపుతున్నాను."

లీ బక్కపలచగా ఉన్నాడు. తెల్లటివే పసుపుపచ్చరంగుగా మారిన దుస్తులు ధరించి ఉన్నాడు మామూలు చైనీయుని రంగుకంటె కొంచెం ముదురురంగులో ఉన్నాడు. తలకు తువ్వాల ఒకటి పాగా చుట్టుకున్నాడు. అతను అన్నట్లుగా అతనొక 'పక్కా చైనీయుడు.'

అతనితో అమెరికన్ అయిన నేను ఇంటర్‌వ్యూ చేస్తోంటే అతనేమీ సిగ్గుపడలేదు. అతనితో ఇంటర్‌వ్యూ చేస్తోన్నది ఒక స్త్రీ అయినా ఎంతో గౌరవంగా ధైర్యంగా మాట్లాడాడు.

"నీవు శ్రామికవీరుడివి ఎట్లా అయావు" అని అతనినడిగాను

"నా గ్రామస్థులు ఎంచుకున్నారు. మా జిల్లా ప్రతినిధివర్గంకూడా నన్నే ఎంచుకొంది"

అప్పుడే కుర్రాడు టీ తీసుకొచ్చి బల్లమీద పెట్టాడు. కెటిల్‌లోని టీని కప్పులో పోసుకు త్రాగుతూ చెప్పాడు

"గ్రామంలో అందరికంటే నేను ఎక్కువ పొలాన్ని సేద్యంచేశాను. 60 ఎకరాలపొలం. ఇది ఇతరత్రా పది సంసారాలు కలిసిచేసేపని. మంచి ఎరువులు వేశాను. పొలం అంచులంటా నాటులేశాను. చాలామంది అంచులలో నాటు వేయరు. అక్కడ నాగలి తిరగదు అక్కడ నాటువేయకపోతే ఎలికలు, పందికొక్కులు జేరి చేలో ప్రవేశించి పంట నాశనంచేస్తాయి. నేను పారతో అంచులు సరికి నాటు వేశాను. అందుకని ఎలికలనుంచి పందికొక్కులనుంచి నా పంటకు నష్టంరాలేదు,"

ఇంకో కప్పునిండా టీ తీసుకున్నాడు "పల్లపుపొలం సాగుచేసేందుకు గుంటలు తవ్వాను. వర్షం వచ్చినప్పుడు నీళ్ళు నిలవచేసి అవసరమయినప్పుడు గూడేశవాణ్ణి."

"అయితే ఇదంతా నిన్ను శ్రామికవీరుని చేసిందా" అన్నాను.

ఒకనిమిషం ఆలోచించినట్లు తల ఆడించి "శ్రామిక వీరుడుఅవాలంటే నాకు నేను ఎక్కువ పంట పండించుకుంటే చాలదు. గ్రామంలో వ్యవసాయకూలీ సహకారసంఘం (లేబర్ ఎక్స్చేంజి) స్థాపించాను. వ్యవసాయం మంచి పద్ధతులలో చేశాం. ఇదివరకెప్పుడూ నాటు పడని ఏభైఎకరాలని కొత్తసాగులోకి తెచ్చాం.

నేను వ్యవసాయకూలీ సహకారాన్ని గురించి వివరాలు అడిగాను అతను వరసగా దానివివరాలు ఇవ్వటంలో ఉక్కిరి బిక్కిరి అయాడు విషయాల్ని ఇష్టమొచ్చినట్లు అక్కడొకటి ఇక్కడొకటిగా చెప్పేవాడు.

"పన్నులు ఇవ్వాలని సభజరిపారు అక్కడ వాంగ్ 8 బస్తాల ధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. వాంగ్ తనకి పంట సరిగా పండలేదన్నాడు నేనే వాంగ్ ఇవ్వాల్సిందికూడా ఇచ్చేశా. క్రితం సం॥ నాకు 100 మళ్ళ బంగాళాదుంప పండింది. అందులో 20మళ్ళు జంగ్-కై-షేక్ హింసాకాండనుంచిపారిపోయివచ్చిన కాందిశీకులకు విత్తనానికిచ్చేశాను. చైర్మన్ మావ్ చెప్పాడు "మనంవచ్చిన కాందిశీకులకు సర్వసహాయంచేస్తే వారు కష్టించి పనిచేసి త్వరగా ప్రతిఫలం సృష్టిస్తే మనం ఇంకా బలవంతులమవుతాం"

లీ కష్టించి పనిచేస్తాడు. ఇతరులకు సహాయముచేస్తాడు అతనివల్ల గ్రామసౌభాగ్యం పెరిగింది. అందుకే గ్రామం అతనిని ఎంచుకొంది. జిల్లాకూడా ఎంచుకొంది ముందు ముందు అతను సరిహద్దుప్రాంత రాష్ట్రంలోనే శ్రామిక వీరునిగా ఎంచుకోబడవచ్చు

లీ అన్నట్లు పూర్వకాలంలో లీ చిన్నపాలేరు. 1927 లో రిపబ్లిక్ స్థాపించిన పదహారు సంవత్సరాలకి 14 ఏండ్ల లీ, కరువు కాటకాలలో అడుక్కుంటూ దేశమ్మట బయల్దేరాడు. ఒక భూస్వామిదగ్గర పనికి కుదిరాడు తర్వాత తల్లి, చెల్లెలు, నలుగురు అన్నదమ్ములు వచ్చారు: తండ్రి చనిపోయాడు. లీ పెద్దవాడయేసరికి అతనికి సంవత్సరానికి పదిడాలర్ల (అమెరికాలో రోజుకూలి) ఇచ్చేవాడు యజమాని. అతనిఅన్నలు వ్యవసాయపు పనులుముమ్మరంగా వున్నప్పుడు ఈ యజమాని దగ్గరే పనిచేసేవారు. వారికి పని చేసిన కాలంలో భోజనంపెట్టి ఆరోజులకు నెల్లకు ఒక డాలరు చొ॥న యిచ్చేవారు. అతని తమ్ముడు అక్కడే పశువులకాపరిగా కుదిరాడు. అతనికి భోజనం మాత్రం పెట్టేవారు. ఇంతకీ లీ సంపాదన పది డాలర్లతో కుటుంబం గడవాలి. ప్రతి సం॥ కనీసం 8, 4 డాలర్లయినా అప్పు అయేది యజమానిదగ్గర. దాంతో కురదలా మరుసటి సం॥. అలాగే లీ సం॥ల. తరబడి ఆ యజమానిదగ్గర పనిచేస్తూవచ్చాడు. ఆ యజమానికి 60 ఎకరాల భూమి వుంది. అతనొక సోమరి. పనిముట్టడు. మంచి పొలాన్ని లీ చేత చేయించుకునేవాడు. మిగతాదాన్ని పాలుకిచ్చేవాడు. పాలుదారుడు ఎప్పుడూ యజమానిదగ్గర అప్పుల

(మిగతా 13 వ పేజీలో)

నీవు కాంగ్రెసువాదివి కావచ్చు కమ్యూనిస్టువి కావచ్చు లేదా ఏపక్షానికీ చెందని దేశభక్తుడవు కావచ్చు కాని ఒక్కసారి దివితాలూకాలో పర్యటన చేయి! నిష్పక్షపాతంగా వాస్తవిఘటనలను బయట ప్రపంచానికి తెలియచేయి అక్కడ నీకు కనిపించేది పచ్చి రాక్షసరాజ్యం! వినిపించేది అమాయకుల ఆర్తనాదాలు! ఏపూరు గ్రామ ప్రజావిరోధులూ వీరందరూ ఏకమయ్యారు. చైతన్యం పొందిన కూలీ రైతులను దారుణ దమననీతి ప్రయోగించి అణచివేయాలని ఆలోచించారు. ఈ దుర్మార్గ ఆశయ సాధనకోసమే ఈ దారుణ నిర్బంధం. ప్రభుత్వము చెబుతున్నట్లు కేవలం కమ్యూనిస్టు నాయకులను పట్టుకోవటంకోసమే ఈ దాడు అనే యిద్దరు జమీందారు ఏజెంట్లూ పని చేస్తున్నారు కమ్యూనిస్టు సానుభూతికల రైతు లెవ్వరికైనా పాలేరుతనం చేస్తేనూ, కూలీలుగా వెళ్ళితేనూ అరెస్టుచేయిస్తామని బెదిరించి వారి పొలంపనులు కుంటుపరుస్తున్నారు. కొన్నఆకు మళ్ళను గొడ్లను తోలి మేపివేశారు. చంద్ర భాస్కరరావు,

ప్రజా రాజ్యంలో 'శాంతి' తాండవం

దివితాలూకాలో

వెళ్ళినా విరిగిన తలుపులు, ఆస్థుల దోపిడీ, సాగుచేయని పొలాలు, తగులబెట్టబడిన వాములూ కనిపిస్తాయి అవమానిత స్త్రీలూ, అన్యాయానికి అహుతిఅయిన కూలీ-రైతులూ కనిపిస్తారు చల్లపల్లి జమీందారు రౌడీలూ, గ్రామపెత్తందార్లూ విచ్చలవిడిగా దుర్మార్గ చర్యలు చేస్తూండటం చూస్తాం.

ఈ దాడులెందుకు జరుగుతున్నాయి?

ప్రభుత్వం దివితాలూకాను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి అశాంతి మాపక బిల్లును వర్తింపజేసింది. నిజంగా ఈ తాలూకాలో అశాంతిని రెచ్చగొట్టి ప్రజలను కల్లోల పరుస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వమేనని ఈ క్రింది ఘటనలే ఋజువుచేస్తాయి. దివితాలూకా జమీందారీ వ్యతిరేక వుద్యమానికి పట్టుగొమ్మ.

ప్రస్తుతం కాంగ్రెసుమంత్రులు తెచ్చే 'జమీందారీ రద్దుబిల్లు' ఫలితం రైతుభూములను జమీందారులపరం చేసేందుకు తోడ్పడుతుంది చైతన్యం పొందిన చల్లపల్లి ఎస్టేటు రైతు, తన భూమి తనకు దక్కకుండా చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోలేదు. ఈ ఆశయం కోసమే గాజుల్లంక వీరయోధులు ప్రాణాలను సైతం త్యాగంచేసిన సంగతి ఆంధ్ర ప్రజలకు తెలుసు అంతేగాకుండా ఈ తాలూకాలో బలమైన వ్యవసాయకూలీ ఉద్యమం ఉంది. వీరు తమన్యాయమైన హక్కులకోసం జరుపుతూన్న నిత్యపోరాటాలు గ్రామాల్లోని ప్రజావిరోధులకు కంటకప్రాయమయ్యాయి. అందుకే కాంగ్రెసుమంత్రులు, చల్లపల్లి జమీందారి లయితే ఊరూరా రౌడీలు రాజ్యమేలాల్సిన అవసరంలేదు వివిధ గ్రామాలలో జరిగిన ఈ క్రింది ఘటనలే పోలీసుదాడుల అంతర్యాన్ని బోధపరుస్తాయి

మంగళాపురం

ఈ గ్రామం చల్లపల్లి జమీందారు దుర్మార్గాల నెమర్కోవటంలో అగ్రస్థానం వహించిన వాటిల్లో ఒకటి. ఈ గ్రామంమీద పోలీసుదాడులు జరిగాయి మొదటిసారి దాడిచేసి దివితాలూకా రైతునాయకులు శ్రీ చంద్ర రామలింగయ్యగారి భార్యనూ మరికొందరినీ అరెస్టుచేశారు రెండవసారి దాడిలో చంద్ర రాజేశ్వరరావుగారి భార్య సావిత్రీదేవిగారిని అరెస్టుచేశారు. అనేకమంది రైతులను అరెస్టు చేశారు. వీరినందరినీ 15 రోజులు రిమాండులో ఉంచి పూచీకత్తులమీద వదిలివేశారు మూడవసారి నిడమానూరి రాఘవయ్యగారిని అరెస్టుచేశారు ఆయనమీద రామలింగయ్యగారికి మంచినీళ్ళు యిచ్చాడని కేసుపెట్టి జామీనుమీద వదిలారట. నాల్గవ దాడిలో ఎవరూ దొరకలేదు. గ్రామమంతా భీభత్సం చేశారు. 'హోంగార్డు'ల పేరుతో 8 మంది రౌడీలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది చంద్ర రామలింగయ్య, భాస్కరరావుగార్లను పట్టియివ్వటంకోసమే యీ 'హోంగార్డు'లు!. వీరికితోడు చంద్ర అంజియ్య (బుడ్డి) చంద్ర శ్రీనివాసరావు అనే యిద్దరు ఖూనీకేసు ముద్దాయిలూ, చంద్ర విద్యాసాగరయ్య చంద్ర అంజియ్య (రామయ్య కుమారులు) మున్నంగి వీరయ్యగార్ల పాకలుపీకి పంచుకున్నారు నిడమానూరి కోటేశ్వరరావుగారి దుకాణం దోచి పంచుకున్నారు ఇందులో 2వీశలు సగ్గుబియ్యం, 4 వీశెలు బెల్లం చంద్ర విద్యాసాగరయ్య(మిల్లుయజమాని,)కువచ్చింది. కొమ్మారి పిచ్చియ్య, కొమ్మారి సుబ్బారావు అనే యిద్దరు కూలీలను బెదిరించి చంద్ర శ్రీనివాసరావు 50 రూపాయలు వసూలు చేసుకున్నాడు. రాత్రిపూట కమ్యూనిస్టులను వెదకుటకని బ్యాటరీ లైట్లు వేసుకుని స్త్రీలను బెదిరించుతున్నారు. నాల్గవసారి పోలీసు దాడిలో చంద్ర రామలింగయ్యగారి అత్తగారిని బెదిరించి వెంకట్రామయ్య అనే సి. ఐ. డీ 7 రూపాయలు లాక్కున్నట్లుకూడా తెలుస్తోంది. చంద్ర సుబ్బయ్యగారి పొలం సాగు చేయనీయకుండా అడ్డు కొట్టుతున్నారు. ముగ్గురు రైతులవద్ద బాండ్లు వ్రాయించుకున్నారు

చిన కళ్లేపల్లి

ఈగ్రామంలో పోలీసు క్యాంపుపెట్టారు. నలుగురు స్త్రీలనూ ఏడుగురు పురుషులనూ అరెస్టు చేశారు తర్వాత జమిందారీ గూండాలు పోలీసుల సాయంతో జమిందారీ వ్యతిరేక రైతుల యిళ్లన్నీ దోచారు ధాన్యం ఎత్తుకుపోయి పంచుకున్నారు భయపడిన రైతులనుంచీ ఇక కమ్యూనిస్టులతో సంబంధం పెట్టుకోమని వ్రాయించుకుని యకరానికి 50 రూపాయల చొప్పున జరిమానా వసూలు చేస్తున్నారు. ఇంతవరకు ఈ విధంగా 10వేల-

రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. దివితాలూకా యువజన నాయకుడు గుత్తికొండ వెంకటేశ్వరరావుగారి తండ్రిని బెదిరించి కనగాల నాగయ్య అనే జమీందారీ గూండా 600 రూపాయలు ఎత్తుకు పోయాడట! ఈ గ్రామంలో అరెస్టుచేసిన వారిని నెలరోజులు రిమాండులో ఉంచి పురుషులకు ఒక్కొక్కరికీ 6 నెలలూ స్త్రీలకు 2నెలలూ శిక్ష విధించి రాజమండ్రికి పంపించారు.

వెలువోలు:

ఈ గ్రామంలో జమిందారీ గూండాలు కమ్యూనిస్టులకు అనుకూలంగా ఉన్న వారి యిళ్లకు నిప్పు పెట్టారు. దాదాపు 10 ఇళ్లు కాలిపోయినవి. 50 వేల రూపాయల ఆస్తి నష్టమయ్యింది. ఇక్కడ కూడా బాండ్లు వ్రాయించుకొని డబ్బు వసూలు చేశారు. పొలాలు సాగుచేసుకోనీయడంలేదు. నారు మళ్లు నాశనం చేశారు. పశువులను కూడా ఊడదీయ నీయడం లేదు. పాలేళ్లను భయపెట్టి వెళ్లగొట్టారు. దీనికంతకూ నాయకుడు ప్రముఖ జమిందారీ తొత్తు కోనేరు బసవయ్య. ఇతడు 42 ఆగస్టు ఉద్యమం రోజుల్లో లంకల కాంగ్రెసు వాదులను, సైక్లోమిషను పంపించాడు.

యార్లగడ్డ

ఇక్కడ కమ్యూనిస్టులనూ వారి సానుభూతిపరులనూ 20 మందిని అరెస్టుచేసి 144 సెక్షన్ ఉల్లంఘించారని కేసు ఆరోపించి 2 నెలలు శిక్ష విధించి రాజమండ్రి పంపారు. గ్రామ మున్సబు తప్పుడుసాక్ష్యం చెప్పాడు. ఇక్కడ సోదాలు చేసినప్పుడు చాలా ఇళ్లల్లో కుండలు పగలగొట్టారు. ఇత్తడి సామాను నలగగొట్టి పాడుచేశారు చీరలూ, పంచెలూ చింపివేశారు. మిగతా ఇతర దౌర్జన్యాలన్నీ ఇక్కడకూడా ఉన్నాయి.

నిమ్మగడ్డ

ఇక్కడకూడా జమీందారీ గూండాలు కమ్యూనిస్టు అనుకూల రైతాంగాన్ని వ్యవసాయం చేసుకోనివ్వటంలేదు. చిరువోలు లంక, యార్లగడ్డ గ్రామాలపై సనకా బుచ్చికోటయ్యగారి కోసమని దాడి చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారి ఇల్లు సామానులన్నీ ధ్వంసం చేశారు. యార్లగడ్డ రాజబాబయ్యగారిని కమ్యూనిస్టులకు అన్నము పెడుతున్నాడని బూతులుతిట్టి ఇంట్లోసామానంతా నాశనం చేశారు. ఇక్కడనుంచీ పోతూ చిరువోలు కాంగ్రెసువాది చిరువోలు దుర్గాప్రసాద్ గారిని పొలంలో పనిచేసుకుంటూ ఉండగా పట్టుకొని విపరీతంగా కొట్టి,అరెస్టుచేసి తీసుకొనిపోయారు. కాంగ్రెసు మంత్రులను విమర్శించాడనే కక్షతో జైలులోకూడా కొట్టి కైకలూరు సబ్‌జైలుకు పంపారు. ఈయనను జిల్లా కాంగ్రెసుకమిటీ సభ్యుడు ఏలేశ్వరపు కృష్ణమూర్తి పట్టి ఇచ్చాడు. దుర్గాప్రసాద్ గారి నేరమేమిటంటే గత సంవత్సరం గాజుల్లంక కాల్పులపై తాలూకా

మా ప్రత్యేక విలేఖరి

కిసాన్ కాంగ్రెసు విచారణ జరపాలని పట్టుబట్టాడు. అందుకు వాళ్ళు నిరాకరించితే తన తాలూకా కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చాడు.

నాగాయితిప్ప

ఈ గ్రామంలో పాలేళ్లు జీతాలు పెంచమని కోరారు. ఈ పాలేళ్ళ ఉద్యమంపై కక్షబూనిన కంఠంనేని పిచ్చియ్య అనే కాంగ్రెసువాది రామకోటయ్య అనే స్థానిక కమ్యూనిస్టును దారినపోతూవుంటే పట్టుకు కొట్టాడు. ఇంతటితో ఆగక ఆ గ్రామ దోపిడిదారులంతా యార్లగడ్డ చలమయ్య నాయకత్వాన సమావేశమై పోలీసులను తీసుకువచ్చి పాలేళ్ళ ఉద్యమాన్ని అణచాలని నిర్ణయించుకున్నారు. 15 బస్తాలకన్నా జీతం యెక్కువ యివ్వగూడదని నిర్ణయించుకున్నారు. 25-6-48న సాహుకార్లు, రౌడీలు పోలీసులను తీసుకువచ్చి 14 మందిని అరెస్టు చేశారు. రామదాసు అనే వ్యవసాయ కూలీని వెంకటసుబ్బయ్య అనే రైతునూ విపరీతంగా కొట్టారు. వారిప్పుడు ప్రమాద స్థితిలో ఆస్పత్రిలో వున్నారు. తర్వాత రౌడీలంతా 'కమ్యూనిస్టుపార్టీ నశించాలి' అని నినాదాలిస్తూ ఊరేగారు. కంఠంనేని అచ్యుతరామయ్య, వేములపల్లి నారాయణగారి ఇళ్ళల్లో సామానంతా తలాకాస్తా యెత్తుకు పోయారు. 4 బస్తాల కందులు, 6 బస్తాల మినుములు, పెసలుకూడా ఎత్తుకుపోయారు. ఆరాత్రి వేములపల్లి నాగేశ్వరరావుగారి గడ్డివామి, చావిడి తగులబెట్టారు.

28-6-48 వ తేదీ ఉదయం పెనగ్రోలు శివారు శివరామపురంమీద దాడిచేసి గ్రామస్థులను భయపెట్టి 4 గురిని అరెస్టుచేశారు. గ్రామంలోకి కమ్యూనిస్టులను రానిస్తే గ్రామమంతా నాశనంచేస్తామని బెదిరించారు.

3-7-48 న పోలీసులు కొక్కిలిగడ్డపై దాడి చేశారు. పోలీసులతోబాటు ఏలేశ్వరపు కృష్ణమూర్తి, దావులూరి కిష్టయ్య, వీరభద్రరావు, మల్లిశెట్టి పున్నయ్య మొదలయిన జమీందారీ ఏజంట్లున్నారు. ఇక్కడ 7 గురుని అరెస్టుచేశారు. తర్వాత బొబ్బర్లంక హరిజన పల్లెపై దాడిచేసి40మందివద్దరూ॥లకు బాండ్లు వ్రాయించుకున్నారట.

ఇంతవరకూ ఈ దాడులన్నిట్లోనూ జమీందారీ గూండాలు విచ్చలవిడిగా దుర్మార్గాలు చేస్తున్నారు. కుండలూ, గాజుసామానులూ బ్రద్దలుకొడుతున్నారు. ఇత్తడి, రాగిపాత్రలు చిల్లులు పొడవటం, నలగగొట్టడం చేస్తున్నారు. మంచాలు విరగగొట్టడం, నులకనవ్వారు తెగగొయ్యటం (పాగోలులో) మొదలయినవి చేస్తున్నారు. ఈవిధంగా భీభత్సం చేసి మామూలు ప్రజానీకాన్ని భయపెడుతున్నారు. జమీందారీ వ్యతిరేక ఉద్యమాన్ని లంకల ఉద్యమాన్ని ఈ ఫాసిస్టు పద్ధతులలో అణచవచ్చునని కాంగ్రెసునాయకులపన్నాగం. జమీందారీ శిస్తురేట్ల విచారణనాటికి రైతాంగము బెదిరి విచారణలో పాల్గొనకుండా చేసేందుకు ఈ ప్రయత్నమంతా చేస్తున్నారు. ఇంతవరకూ మాకు చేరిన లెక్కలనుబట్టి తయారుజేసిన ఈ టేబిలు చూస్తే నేను దివితాలూకాలో జరుగుతూన్న హింసాకాండ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది.

దాడులు జరిగిన గ్రామాలు	అరెస్టులు		దోపిడి జరిగిన ఇళ్లు	కాల్పులు	లాఠీఛార్జీలు		శిక్షలు		డిటెన్యూలు	చెరచబడిన
	స్త్రీలు	పురుషులు			స్త్రీలు	పురుషులు	స్త్రీలు	పురుషులు		స్త్రీలు
60	40	350	600	3 సా॥	20	400	10	100	10	2

మలేరియా జ్వరంతో బాధపడుతూ తన యింటిలో యున్న వేములపల్లి వెంకటదాసు గారిని కాటూరు గ్రామంలో యీ నెల 2 వ తారీఖున సబ్ యిన్స్పెక్టరు అరెష్టుచేసి గన్నవరం జైలుకు పంపారు.

లాఠీలకు కళ్లులేవు

కాటూరు కమ్యూనిస్టులకోసం గ్రామ గ్రామాలు వెతుకుతూ, మల్లవాడలో జాలాది వెంకటేశ్వరరావుగారిని, తిరుమల రావుగారిని పట్టుకొని విపరీతంగా కొట్టి హింసించుతూ కాటూరు గ్రామానికి సాయంత్రం 7 గంIIకు తీసుకవచ్చారు. ఆ రాత్రి మునసబు యింటిలో వుంచి మళ్లీ కొట్టారు. నార్ల రామలింగయ్య అనే పచ్చికసాయి కత్తితో చేతిపైపొడిచాడు. ఆతర్వాత గన్నవరం తీసుకళ్లారు. అచ్చట థామస్ (జిల్లా స్పెషల్ డిప్యూటీ సూపరింటెంట్ విపరీతంగాకొట్టారు.

వెంకటేశ్వరరావుగారు నూజివీడు హాస్పటలులో ప్రమాదావస్థలో యున్నారు.

వెంకటేశ్వరరావుగారిని కాటూరు ప్రజలు పట్టించారని అబద్ధపు పత్రికా ప్రకటనలుకూడ చేశారు.

గన్నవరంతాలూకా మేడూరు, అయినపూరు గ్రామాలలో కమ్యూనిస్టులపై గత సంవత్సరం జమీందారీ వ్యతిరేక పోరాటం సందర్భంలో ఒక పోలీసుకేసుపెట్టారు. 1947 ఆగస్టు 15 నుంచి ఈ కేసు విచారణ లేకుండా యిప్పటివరకూ వాయిదాలు వేస్తున్నారు. ఇప్పుడు ఈ కేసులోని ముద్దాయిలు పరారులో వున్నారనే సాకుతో 30 మంది ఆస్తులను జప్తుచేస్తూ ప్రభుత్వం 87 సెక్షన్ క్రింద ఆర్డరు జారీచేసింది.

ప్రభుత్వంచేత అరెస్టుచేయబడి రాయవెల్లూరులో డిటిన్యూలుగా వున్న తమ్మా వెంకటేశ్వరరెడ్డి కుందేటి సుబ్బారావుగార్ల ఆస్తులు కూడా జప్తుల ఆర్డరులోవున్నాయి.

26-6-48

* * *

గుంటూరుజిల్లా ఒంగోలుతాలూకా కారుమంచిగ్రామంపైన 25-6-48 న టంగుటూరు పోలీసుసబిన్స్పెక్టరు సాయుధ పోలీసుసిబ్బందితోదాడిచేసి స్థానికకమ్యూనిస్టులైన వి. ఆర్ శాస్త్రి, కె. వి కృష్ణారెడ్డిగార్ల ఇళ్ళుసోదా చేశారు. నిషేధపు వస్తువులేమీ దొరకలేదు. ఈనెల 28వ తేదీనుంచి ఇది మూడవదాడి.

26–6–48



వి. వి. దాసు

అధికారానికి

* * *

దివితాలూకా రైతునాయకులు కావూరి కుటుంబరావుగారిని సర్కిల్ ఇనస్పెక్టరు 5-7-48న వారి యింటివద్ద అరెస్టుచేశారు. ఆయనతండ్రి కావూరి శివరామయ్యగారిని కూడా అరెస్టుచేశారు. వీరిద్దరినీ పోలీసులు కొట్టినట్లు తెలుస్తోంది.

6-7-48న పాగోలుగ్రామ రైతు నాయకులు కంఠంనేని చలపతిరావుగారినీ, కావూరి కుటుంబరావుగారినీ అవనిగడ్డ సబ్ జైలుకు తీసుకువెళ్ళారు.

6-7-48

గుంటూరుతాలూకా పొన్నెకల్లు గ్రామములో 25-6-48 సాయంత్రం తాడికొండ పోలీసు యినస్పెక్టరు అయిదుగురు పోలీసులతోవచ్చి, రామినేని యజ్ఞరామయ్య, కాటా వెంకటసుబ్బయ్య, గుర్రం సత్యనారాయణ, గుర్రం వెంకటసుబ్బయ్య, గుర్రం లక్ష్మయ్య గార్ల యిళ్ళను సోదాచేశారు. ఏవీ దొరకలేదు. ఆరాత్రి పోలీసులకు ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు విందుచేశాడు.

26-6-48

బుక్కపట్నంలో యస్. ఘనేనాయక్, ఇమాం సాహెబ్ గార్లను అరెస్టు చేశారు.

యిమాం సాహెబును జామీనుమీద వదలి యితనిపై సెక్యూరిటీ కేసు పెట్టినారు

యస్. ఘనేనాయక్ గారిని డిటెన్యూగా తీసుకుపోతారని తెలియుచున్నది.

కర్నూలుజిల్లాలో ఈ క్రిందివారని ప్రజాభద్రతా చట్టము క్రింద అరెస్టుచేసినారు. మిగతా వారికోసం పోలీసులు పల్లె పల్లె గాలించుతున్నారు.

1. శివరాముడు
2. యల్లా సుబ్బయ్య } వెలుగోడు యువజన సంఘ కార్యకర్తలు
3. యల్లప్పరావు – టైలర్
4. లాలం శేషయ్య
5. లాలం వెంకటనర్సయ్య } కమ్యూనిస్టులనే అనుమానంపై అరెస్టుచేసినారు.

అసలువీరు కమ్యూనిస్టులు కారు.

26-6-48 తేదీన వెలుగోడు గ్రామంలో రాత్రి 3 గంటలనుండి కొంతమంది రైతుల యిండ్లు కామ్రేడ్ పుల్లారెడ్డిగారికొరకు సర్కిల్ యిన్స్పెక్టరు, సబ్ యిన్స్పెక్టరుగార్ల నాయకత్వాన కొంతమంది పోలీసులతోవచ్చి 5 గంటలవరకు వరుసగా కొన్ని యిండ్లు సోదా చేశారు. తలవని తలంపుగా అప్పుడే ఆవూరికి వచ్చిన జిల్లా రైతుసంఘ కార్యదర్శి కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డిగారిని అరెస్టుచేసినారు. కామ్రేడ్ పుల్లారెడ్డికొరకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. యిదేకాలంలో బురఖా

చెవులు లేవు

కాంగ్రెసువాదుల రిపోర్టులు ఆధారంగా తీసుకొని యస్. బి. వాండ్లుచేసిన ప్రయత్నఫలితంగా 7గురి టీచర్లను గ్రామాంతరాలకు ట్రాన్సుఫర్ చేసినారు.

తిరుగావారినే వారి సర్టిఫికెట్లు క్యాన్సలు

చేయుటకు ప్రయత్నించుచున్నారు.

1 వి యస్ రామమూర్తి,
(జిల్లా ఉ॥ ఫ॥ కార్యవర్గ సభ్యుడు)

2 3 యస్. నాగేంద్రప్ప ఆయన భార్యకూడా.

4 డి. వెంకట్రాముడు

5. గుర్రం రాములమ్మ
(జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజరు గుర్రం వెంకటరెడ్డిగారి భార్య అయిన నేరానికి)

6. వెంకటమ్మ (సీనియర్)

7. జి వెంకటమ్మ (జూనియర్)

నంద్యాల టౌన్

1 యం మహబూబ్ (హిందీ ప్రచారక్)

2. యస్. సూరిబాబు

3 కె వెంకటాచారి

4. పసుపుల వీరయ్య (నవయుగ ఏజంటు)

శిరువెళ్ళ తాలూకా, యర్రగుంట్ల

1 గొబ్బూరి కృష్ణమూర్తి శర్మ,
(జిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి)

2 సుబ్రహ్మణ్యశర్మ

ఇంకా జిల్లా అంతటా, వర్కర్లకొరకు తిరుగుతూన్నారు.

కాటూరు గ్రామంపై పోలీసు దాడులు

కాటూరు, జులై 8

కాటూరులో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన ఏప్రిల్ 25 న నిజాంనవాబుకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు జరుపుతూవున్న చావు బ్రతుకుల పోరాటాన్ని బలపర్చుతూ బహిరంగసభ జరుప నిశ్చయించారు. ప్రచారం చేశారు 25 సాయంత్రం 4½ గంటలకు వూరేగింపు బయలుదేరింది. ఇదంతా గ్రామ మునసబుకు గిట్టిందికాదు. కమ్యూనిస్టులు కత్తులు, గొడవళ్ళు, గొడ్డళ్లు తీసుకొని ప్రభుత్వాన్ని నాశనం చేయాలంటున్నారని, 300 మంది కమ్యూనిస్టులు సైనికశిక్షణ పొంది ఆయుధాలతో సిద్ధంగాయున్నారని చుట్టు ఉన్న గ్రామాలనుంచి విరివిగా ప్రజలు వస్తారని తప్పుడు రిపోర్టులు పంపించి అందుకు తగిన సిబ్బంది పంపాలని కోరాడు మునసబు తప్పుడు రిపోర్టులపై ఆధారపడ్డ ప్రభుత్వానికి గంగవెర్రులెత్తింది వెంటనే 300 మంది సాయుధపోలీసులు 8 లారీలనిండా రెండు కాపుజీప్లనిండా హడావుడిగా తమ ముల్లెంత యేదో మునిగిపోయినట్లుగా పరుగెత్తుకొచ్చారు. వస్తూనే పొలంనుంచి వస్తున్న ఒక యువకుని అరెస్టుచేసి సైకిలుతోసహా తీసుకువెళ్ళారు తీర గ్రామంలోకి వచ్చి చూసేసరికి శాంతంగా వూరేగింపు జరుగుతూంది పోలీసులు రాగానే అంతా తప్పుకున్నారు ఊరేగింపులో వున్న వాళ్ళవద్ద జండాలుతప్ప యితర ఆయుధాలు యేమీలేవు రిజర్వు గ్రామమంతా మార్చింగుచేశారు. 144 సెక్షన్ జారీచేశారు కొందర్ని కొట్టారు. ఆ రాత్రంతా నాగ్లవారి సత్రంలో క్యాంపువేశారు. గ్రామప్రజలు భయభ్రాంతులయ్యారు

మునసబు రిపోర్టు ప్రకారం కమ్యూనిస్టులు యెదిరించనందున పోలీసు అధికారులకు యేమి సమాధానం చెప్పాలో వారికేమి కార్యక్రమం అప్పగించాలో ? ఆలోచించాడు. ప్రజాపీడకుడు మునసబును ఏమిటయ్యా! కమ్యూనిస్టులు యేదో పెద్దహంగామా చేస్తున్నట్లు వ్రాశావు ఏమీలేదు అని అడిగితే మనధాటికి భయపడి వెళ్ళిపోయారండి ఆతర్వాత కార్యక్రమం ధాన్యసేకరణ వుందిగా! అపదండి పురులు కొద్దాం. అంటూ ధాన్యసేకరణ కెగబెట్టాడు సాయుధ పోలీసుతో తన కెవరైతే కంటకంగా యున్నారో వారి పురులలోని ధాన్యమంతా దోయించాడు ఈ విధంగా గోచినంత వరకు దోచి మిగిలిన వాటినీ సీళ్ళు చేయించాడు. గ్రామంలో పాలు పెరుగు వసూలు చేసి బలగాన్నంతా మేపిన తర్వాత తిరిగి పంపించాడు-ఈ మొదటి దాడిలో మునసబు చర్యలు ప్రజలు అసహ్యించుకున్నారు మునసబు అంటే ప్రజలందరికీ కోపం హెచ్చింది ఈ దాడిలోనే గ్రామంలోని కొన్నియిళ్ళు లూటీ చేయించాడు. వీటన్నిటికీ గ్రామ మునసబు నాయకత్వం వహించి పనిచేశాడనటంలో సందేహంలేదు-ప్రజల్లో ద్రోహిగా బట్టబయలయ్యాడు ఇప్పుడేగాదు. మొదటి నుంచీ లంచగొండి-మొదటినుంచీ ప్రజల్లో అసహ్యత పెరిగింది ప్రస్తుతం అధికమయ్యింది

రెండవ దాడి

గ్రామంపై మొదటిసారి దాడి జరిపి వేల కొలది ఆస్తి నష్టపరచారు ఈ మొదటి దాడిలో యెవరైతే నాయకత్వం వహించి వేల ఆస్తి నష్టపరిచారో వారు ప్రజలకోపానికి గురి అయ్యారు. గ్రామ ద్రోహికి బుద్ధి చెప్పాలని, ద్రోహులకు నాయకత్వం వహించి పనిచేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వము రిజర్వును పంపి గ్రామాన్ని నానా బీభత్సం చేయించింది కనపించినవారినల్లా లాఠీచార్జీ చేశారు- గ్రామ ప్రజలు యెక్కువమంది కాంగ్రెసు ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురవకుండా తప్పుకున్నారు గ్రామమంతా వరుసబెట్టి కమ్యూనిస్టులున్నారేమోనని సోదా చేశారు ఎవ్వరూ కనపించలేదు. కాటూరు కమ్యూనిస్టులకోసం ప్రక్క గ్రామాలు, పొలాలన్ని గాలించారు ముఖ్యులెవ్వరూ కంటబడలేదు ఎవ్వరూ దొరకనందున మంటెత్తిపోయింది. అందుకు కొంతమందిపై బైండోవరుకేసు, మద్దతుకేసు రైటింగ్ కేసు మూడు కేసులు పెట్టారు గ్రామ మునసబు లంచగొండికి బుద్ధి చెప్పారనే కోపంతో 60మంది రిజర్వుతో గ్రామంలో క్యాంపువేయించారు గ్రామమంతా 144 సెక్షను జారీ చేశారు. రాత్రి 8 దాటింతర్వాత యెవ్వరూ కనపడరాదన్నారు గ్రామంలో జట్లు జట్లుగా తిరుగుతూ కనపడ్డవారినల్లా కొట్టారు.

వ్యతిరేకుల పాత్ర

ఈ దాడిలో గ్రామవ్యతిరేకులు తమ యిష్టంవచ్చినట్లుగా ప్రవర్తించారు. వ్యతిరేకులు వ్యక్తిగత తగాదాలనుపయోగించి కక్ష సాధించదలచి తమ దౌర్జన్యాల నెదిర్చిన వారినల్లా కమ్యూనిస్టులని చెప్పి ఆస్తినష్టపరిచారు అనేకమందిని బెదరించి మునసబు యింటిముందు హాజరు పెట్టారు. ప్రతిరోజు మూడుపర్యాయములు మునసబుకు కనిపించి వెళ్ళాలని శాసించారు. ఈ విధంగా యెంతోమందిని నిర్బంధించారు. అనుమానముందని కమ్యూనిస్టుపార్టీకి సంబంధంలేని రైతులను క్యాంపుకు తీసుకెళ్ళి పోలీసుముందు నిర్బంధించారు ఆ రైతులచేత నీళ్ళుతోడించారు. పక్కలు యెత్తించారు. అంతేకాదు యిళ్ళలోదూరి తమచేతికందిందల్లా తీసుకెళ్ళారు కొందరి రైతులనుండి లంచాలు వసూలుచేశారు లంచాలు యిచ్చినవారికి పోలీసు భయముండదని ఆశచూపెట్టారు. పాపం లంచాలు యిచ్చారేగాని ఆతర్వాత బూతుకూతలు మాత్రం తప్పినవికావు.

హోమ్‌గార్డ్సు విపరీతచర్యలు

గ్రామంలోనుంచి పోలీసు వెళ్ళిపోయిన తర్వాత గ్రామవ్యతిరేకులంతా హోమ్ గార్డ్సులో

(మిగతా 15 వ పేజీలో)

జమీందారీ రద్దుబిల్లు సెలెక్టు కమిటీసూచనలు

వ్యవసాయాన్ని కృంగదీస్తూ రైతాంగాన్ని పీల్చి పిప్పిగాచేస్తూ దేశాభ్యుదయమునకు వెనుకబాటుగా వున్న జమీందారీ, ఈనాందారీ విధానాలను రద్దుగావించాలని రైతాంగం గత 20 ఏండ్లనుండి తీవ్రంగా ఆందోళన చేస్తోంది. ఆంధ్ర రైతువుద్యమములో ఈ నినాదమే ప్రధానమైనదిగా వుంటూ దీనిపైన బ్రహ్మాండమైన ఉద్యమము బయలుదేరింది. వెంకటగిరి, మునగాల, కాళీపట్నం, మందసా, నూజివీడు, తిరువూరు ఎస్టేట్లలో తీవ్రమైన పోరాటాలు జరిగాయి. యుద్ధానంతరం యీ ఆందోళన, పోరాటాలు మరింత ఉచ్ఛదశకు పోయాయి. అనేక ఎస్టేట్లలో జమీందార్లు రైతుల స్వాధీనంలోవున్న భూములను కాజేయుటకు, ఆన్యాక్రాంతం చేయుటకు జేసిన దుష్టయత్నాలను యెదుర్కొంటూ రాష్ట్రం నలుమూలలా జమీన్ రైతులు, కూలీలు పోరాటాలను సాగించారు. గాజుల్లంక, కలవలపల్లి, బుచ్చంపేట, అలమండలలో కూలీ, రైతు వీరవీరాంగనలు తమ ప్రాణాలను బలి ఇచ్చి యీ పోరాటాలను పునీతమొనర్చారు. ఈ రక్తతర్పణములోనే జమీందారీ విధానాన్ని సమూలంగా నాశనం గావించుటకు ఆంధ్ర రైతాంగం ప్రతిజ్ఞ గైకొన్నది.

ఆంధ్రరైతు, కూలీలలో బయలుదేరిన యీ అపూర్వ సంచలనవలన జమీందారీ విధానం నామరూపాలు లేకుండా అంతమయ్యే అవకాశం ఏర్పడింది. దున్నేవానికే భూమి సంక్రమింపజేసి వ్యవసాయం పూర్తిగా పునర్నిర్మించి కరువుకాటకాల నుండి శాశ్వతంగా రక్షించేమార్గం దొరికింది. కాని కాంగ్రెసు మంత్రులు తమ వర్గస్వభావాన్ని బట్టి యీ మార్గము అనుసరించలేదు. ఒకవైపున దారుణ నిర్బంధ విధానంతో రైతు కూలీ పోరాటాలను అణుస్తూ, మరోవైపున అంతిమ ఘడియలు ఆశించిన జమీందారీ మిత్రుల రక్షణకు పూనుకున్నారు. పాత పద్ధతులలో ఏమాత్రం సంభవముగాని జమీందారీ దోపిడీని కొత్తమార్గంలో కొనసాగించుకొనేందుకు జమీందార్లకు అవకాశం చేకూర్చారు. గత సంవత్సరం సెప్టెంబరు నెలలో కాంగ్రెసు మంత్రివర్గం ప్రకటించిన జమీందారీరద్దుబిల్లు ప్రధానోద్దేశ్యం ఇదే. అసలు జమీందారీ దోపిడీని అంతం చేయడం కాంగ్రెసు మంత్రులు యెన్నడూ ఉద్దేశించలేదు. ఇటీవల ప్రకటించిన సెలెక్టుకమిటీ నివేదికతో జమీందార్ల ఈనాందార్ల గొట్టి నేతిలోనే పడింది. కుమార మంగళం జమీందారైన డాక్టరు సుబ్బరాయన్ సెలెక్టు కమిటీ అధ్యక్షుడుగా వుండడం ఈనాందార్ల పట్టాకట్టుకొని చిత్తుబిల్లు ప్రకటించినప్పటినుండి వాదిస్తున్న కె. భవ్యాం, కాంగ్రెసుపార్టీలోను బైటగూడ నిరంతరం ఈనాందార్ల భుజం వేసుకు మోసిన వైద్యనాథ అయ్యర్, తంజావూర్ మిరాశీదార్ల ఏజెంటు అయిన పణియాల్ దక్షిణ దేశంలోకి పెద్దకోటీశ్వరుడు, బ్యాంకరు పెట్టుబడిదారు అయిన కుమార రాజ ముత్తయ్య చెట్టియార్ పుటకతోనే జమీందార్ల ఏజెంటుగా పుట్టిన అయ్యదేవర కాళేశ్వర్రావు, ప్రత్యక్షంగా జమీందారులైన వెంకటగిరి, మిర్జాపురం రాజాలు వగైరా హేమాహేమీలు అందరూ కమిటీ సభ్యులుగా వుండగా జమీందార్ల గొట్టి నేతిలో పడకుండా అన్యథాజరుగుతుందా? చిత్తుబిల్లుకు సెలక్టుకమిటీ గావించిన ముఖ్య సవరణలగూర్చి విచారించితే యీ నగ్న సత్యం బయటుబడుతుంది

సెలెక్టుకమిటీ గావించిన ముఖ్య మార్పుల ప్రధానోద్దేశ్యం రైతుల దోపిడీని అధికంజేయడమే, జమీందార్లకు అపారమైన నష్టపరిహారంపేరిట జాతీయ ధనాన్ని మూటగట్టి యివ్వడమే. ప్రతిమార్పు జమీందారుకు అనుకూలంగా జేయబడింది. జమీందార్లు, ఈనాందార్లు ఢిల్లీ, మద్రాసుల చుట్టూ తిరుగుతూ మంచినీటివలె ఖర్చుపెట్టిన డబ్బు సెలెక్టుకమిటీ గావించిన మార్పులవలన పదింతలై వాళ్ళకు తిరిగి వస్తోంది.

నష్టపరిహారం గారడీ

నష్టపరిహారం విషయంలో జమీందార్లకు, అంతకన్నా ఎక్కువగా ఈనాందార్లకు లాభదాయకంగా చిత్తుబిల్లు మార్పు గావించబడింది. కాంగ్రెసు హైకమాండుపైనా, మంత్రివర్గంపైనా తమకున్న పలుకుబడిని వినియోగించుకొని ఈ దోపిడీవర్గాలు నష్టపరిహారం మొత్తాన్ని పెంచుకోగల్గారు. అగ్రహారాలను ఈనాడు మార్కెటులో అమ్ముకొంటే వచ్చే మొత్తంకంటె ఈనాందార్లకు సెలెక్టుకమిటీ మార్పులవలనవచ్చే నష్టపరిహారం అధికమైంది. ఉదాహరణకు రు2000/-లు ఆదాయంవచ్చే ఈనాం గ్రామాన్ని తీసుకొందాం మార్కెటులో దానినమ్ముకొంటే ఈనాడు. రు 20,000 మహా అయితే రు 25,000/- వస్తుంది. ఏ పరిస్థితుల్లోనూ నికరాదాయంపై 20 రెట్లకు మించి ధర రాదు కాని సెలెక్టుకమిటీ ప్రకారం వచ్చే నష్టపరిహారాన్ని చూద్దాం. రైతు వారీరేట్ల ప్రకారం లెగ్గించగా వచ్చే రు 1700 లోక్వీట్ రెంటు ఏ రు 300 లనో తీసివేస్తే ఈనాందారుకు రు 1400 లు సాలీనా నికరాదాయం వస్తుందని తేల్చబడుతుంది. దీనిపై 25 రెట్లు (ఈనాందార్ల విషయంలో పరిపాలనా ఖర్చులు మినహాయించరు) కడితే రు 35000- నష్టపరిహారం కాగలదు చిత్తుబిల్లు ప్రకారం అయితే దాదాపు రు 16000 లే వచ్చివుండేది అనగా చిత్తుబిల్లులోని నష్టపరిహారానికంటె సెలెక్టుకమిటీ రెట్టింపుకు పైగా ముట్టజెప్పతోందన్నమాట

పెద్ద జమీందార్ల విషయంలోగూడ యిదేవిధంగా నష్టపరిహారం మొత్తం పెరిగింది వీళ్ళ విషయంలో రేట్లు (స్కేలు) మార్పు చేయనందున పైకి నష్టపరిహారం పెరగనట్లు కనుపించుతుంది. కాని ఖర్చుల క్రింద మినహాయింపులను తగ్గించడంవలనా, జిరాయితీ లంకభూముల అయివేజును నికరాదాయంలో కలుపుటవలన నష్టపరిహార మొత్తం చాల పెరిగిపోతుంది. ఉదాహరణకు విజయనగ... రుగా మాత్రమే... యివ్వ తేలే నష్టపరి... లక్షలరూపాయిలు ... సెలక్టుకమిటీ సిఫా... లక్షల 75 వేలవరకూ ... ఇదే విధంగా ప్రతి... లోను నష్టప... నష్టపరిహార... పెద్ద జమీందార్ల... నష్టపరిహారం పెం... బడింది ఈ పెంచబడి... వరకు దేకవచ్చును. ... కమాండు రవిన్యూ... యింకా నష్టపరిహార... చేసిన ఆజ్ఞ అమలుజరి... అదనంగా యిచ్చుకో...

రైతుభూములను కట్టబె...

జమీందారీ, ఈ... హెచ్చునష్టపరిహారం ...

ఒక రైతు ...

జమీందారుకూ, ఈనా... వేల ఎకరాల భూమిని... బిల్లు సవరించబడింది. ... చాలాభూములు పట్టా... లచే సేద్యం జేయబడు... నన్నిటినీ జమీందార్లు ... లెక్కలలో ప్రా... అట్టి తెలివిగలకొం... రైతులచేవారు (రైతు... పనిజేస్తున్నట్లు కాగితా... కొనటం జరిగింది గ... అనేక ఎస్టేట్లలోవచ్చి... యిట్టివే. కానూరుకులంక... చల్లపల్లి, కలవ... చక్కటి ఉదా... పట్టాభూములై సాక్ష్యంవున్నది ఎప్పుడూ కా...

ం ఎస్టేటు (షమా
చిత్తుబిల్లు ప్రకారం
హారం దాదాపు 55
యితే యిప్పుడు
న్సల ప్రకారం 68
ఇవ్వాల్సివుంటుంది.
మీందారు విషయం
పెరుగుతుంది.

ద్ధితో చిన్న,
ఈనాందార్లకు ఇచ్చే
బాగా పెంచ
న మొత్తం 30 కోట్ల
కాంగ్రెసు హై
మంత్రిగారిని పిలిచి
పెంచమని జారి
తే ఇంకా 26 కోట్లు
లసివస్తుంది.

జమీందార్లకు
ట్టు ట
నాందారీ వర్గాలకు
యిచ్చుటేగాక ప్రతి

న :

మోభిలాషి

ందారుకూ వందలు,
కూడా కట్టబెట్టినట్లు
అనేక ఎస్టేట్లలో
లులేకుండా రైతు
చూవున్నవి. వీటి
స్వంతకమతాలుగా
ంకొంటూవున్నారు.
దరు జమీందార్లు
లు) శిఖగాళ్ళుగా
యకూడా వ్రాయించు
త 2, 8 ఏండ్లుగా
వ్వన తగాదాలన్నీ
(తణుకుతాలూకా)
స్టేటులగకలు ఇందుకు
వు ఇవి ఒకప్పుడు
బోలెడంత రికార్డు
మీందార్లు వీటిలో
పైకూడా ఎరుగరు.

అయినా ఇవన్నీకూడా తమ స్వంతకమతాలేనని జమీందార్లు వాదిస్తున్నారు. ఇందుకు కొంత రికార్డును సృష్టించుకొన్నారు. ఇవన్నీ ఇప్పుడు కోర్టులలో పేచీలలోవున్నవి: దావాలు జరుగుచున్నవి. గాజుల్లంక భూములలాంటి విషయంలో జమీందార్లు రాజీపడి రైతులకు పట్టాలివ్వటంకూడా జరిగింది. కాని, ఇటువంటి భూములన్నిటినీ జమీందార్లకు, ఈనాందార్లకు యిచ్చుటకై సెలక్టుకమిటీ సంకల్పించినది.

వ్యవసాయేతరులగు జమీందార్లకు, యీనాందార్లకు స్వంతకమతాల పేరిట భూములను కట్టబెట్టరాదనీ ఆ భూములన్నిటినీ నేడు సేద్యంజేస్తున్న రైతులకుగాని, వ్యవసాయ కూలీలకుగాని యిచ్చివేయాలనీ రైతాంగం కోర్కె. కాని ప్రభుత్వం యిందుకు అంగీకరించక యిట్టి భూముల విషయాన్ని ఒక ట్రిబ్యునల్ నిర్ణయానికి వదలుతానన్నది. ఈ ట్రిబ్యునల్‌లో రైతు ప్రతినిధి ఒకరు, జమీందారీ ప్రతినిధి ఒకరు, డిప్యూటీ కలెక్టరు వుండగలగని చిత్తుబిల్లులో చేర్చింది. కాని యిందులోకూడా చాలా అన్యాయం జేసింది. ఎస్టేటులాండు ఆక్టు xi, xii అధ్యాయాల ప్రకారం స్వంతకమతాలుగా నమోదైన భూములజోలికి ఈ ట్రిబ్యునల్ పోదన్నది. అనేక రైతు భూములను మోసంతో జమీందార్లు స్వంతకమతాలుగా నమోదుగావించుకొన్నారని అందుచే ప్రతి స్వంతకమతం భూమినీ ట్రిబ్యునల్ విచారించి, ఎప్పుడు రైతుసేద్యంలోవున్నా ఆ భూమిని స్వంతకమతంగా పరిగణించక

దార్లకు, ఈనాందార్లకు పట్టాభూములుగా యిచ్చుటకు నిర్ణయించినది.

ఈనాం రైతుల విషయంలో యిది మరింత అన్యాయం. ఈనాము భూముల్లో అత్యధికభాగానికి పట్టాలు యివ్వబడనే లేదు. ఆ భూములు తమకే యివ్వాలని; కుడివరం హక్కులున్నవనీ ఈనాందార్లు పేచీ పెడుతూవచ్చారు. ఇటీవల కొలది సంవత్సరాలుగా ఈభూములను రైతులకు కవులుకు యిచ్చినట్లుగానో, తామే స్వంతముగా సేద్యం జేసుకొంటున్నట్లుగానో రికార్డులను సృష్టిస్తున్నారు. కాబట్టి ఈ భూములన్నీ ఈనాందార్లకు పట్టాభూములుగా గ్రాంటు చేయబడగలవన్నమాట. రైతులకేమయినా ఆక్షేపణవుంటే వారు ఫిర్యాదు చేసుకోనవలసినదే. రుజువుభారం వారిదేగాని ఈనాందార్లకు ఏలాంటి నష్టకష్టములూ లేవు.

ముఖ్యంగా, అధికాహారోత్పత్తిస్కీము క్రింద అనేకవేల, లక్షల బంజర్లను రైతులు సేద్యంలోనికి తెచ్చారు. వీటికి పట్టాలు లేవు. వీటిని 1939 నుండే తమ సేద్యంలోనే వున్నట్లు జమీందార్లు ; 1945 నుండి వున్నట్లు ఈనాందార్లు రుజువు చేసుకొనటంలో కష్టమేమీ లేదు. ఈ భూములకన్నిటికీ జమీందార్లు, ఈనాందార్లు పట్టాలు పొందుటకు ఏమీ కష్టపడనక్కరలేదు. కష్టపడేదీ, భూమిని పోగొట్టుకొనేది ఆ భూమిని పోడుగొట్టి సేద్యం జేస్తున్న రైతులు మాత్రమే.

పెరిగినది గాబట్టి అందరిలాభం జమీందార్లకు కూడా అందజేయుటకై, పట్టాభూమిలో సగం రైతుకూ, సగం జమీందారుకూ, విడగొట్టబడుతుందని సెలక్టుకమిటీ మార్పు గావించింది. ఏ సిద్ధాంతం ప్రకారంఏ'లా'ప్రకారం, ఏధర్మంప్రకారం వీరీ మార్పును గావించారో తెలియదు. జమీందారు శిస్తువసూలుదారుడేగాని భూమికి హక్కుదారుడు కాడని ప్రకాశం కమిటీయేమి, అనేక చట్టాలేమి స్పష్టంజేసేవున్నవి. ఈనాటికి రివిన్యూమంత్రి అదే పైకి చెప్తూవున్నారు. అటువంటప్పుడు భూముల విలువల హెచ్చుతగ్గులతో జమీందారుకేమీ ప్రసక్తిలేదు. భూముల విలువలు తగ్గినప్పుడుగాని, పంటలు పోయినప్పుడుగాని జమీందార్లేమైనా ముదరాయిచ్చారా ? 1930 నుండి 1939 వరకూ భూముల ధరలు 4 వ వంతుకో సగానికో పడిపోయినవి. ఆ నష్టాన్ని జమీందారు భరించాడా ! కనీసం శిస్తులనైనా తగ్గించాడా? లేదు. అట్టిచో ధరలు పెరిగినవనే వంకతో, రైతుపట్టా భూములలో జమీందారుకూ సగం వాటా పంచిపెట్టాలనుట పచ్చి దోపిడీకాక మరేమీ కాదు.

నష్టపరిహారంగా వచ్చే లక్షల రూపాయలతో రేపటినుండి పరాశ్రయ జీవులుగా బ్రతికే ఈ వర్గాలకు బస్తీలలో ఉచితంగా నివేశన స్థలాలను సంపాదించిపెట్టటం, భూమి స్పెక్యులేషన్ వ్యాపారంలో పాల్గొనుటకు అవకాశాన్ని కల్గజేయడం ఇవే సెలక్టుకమిటీ గావించిన మార్పుల ఫలితం. యిదిమినహా ఈమార్పును గావిం

రైతాంగంపై అధికతర దోపిడీ బంధనాలు

రైతులకే ఇవ్వాలనీ స్వంతకమతంభూముల గరిష్ట పరిమాణాన్ని నిర్ణయించాలనీకూడా రైతాంగం కోరింది. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం సెలక్టుకమిటీకి సమర్పించిన మెమొరాండంలో ఈ కోర్కెలు పొందుపర్చబడినవి. సెలక్టుకమిటీ వాటిని అంగీకరించుటకు బదులు వీటిని పూర్తిగా వ్యతిరేకంగా ఈ భూముల నన్నిటినీ జమీం

రైతుపట్టా భూములను కూడా, జమీందారీ ఈనాందారీ వర్గాలకు కట్టబెట్టటం

సెలక్టుకమిటీ గావించిన మార్పులలో కల్లా మిక్కిలి దుష్టమైనదీ, దోపిడీయైనదీ మునిసిపల్ ఏర్యాలలోగల రైతు పట్టా భూముల గూర్చి. యీ భూముల విలువ

చుటకు మరేమీ లీగల్ కారణాలుగాని హేతుబద్ధమగు కారణాలుగాని కన్పించటం లేదు.

4 ఫసలీల బకాయీల వసూళ్ళు

శిస్తుబకాయీల వసూళ్ళ విషయంలో రైతులకు చాలా మేలుచేయబడినట్లు కన్పడు

(మిగతా ప్రక్క పేజీలో)

(9 వ పేజీ తరువాయి)

తుంది. కాని నిజానికి తాము వసూలు చేసుకోలేని శిస్తులను ప్రభుత్వం జమీందార్లకు వసూలుచేసిపెట్టటమే సెలక్టుకమిటీ మార్పు అర్థం. శిస్తులను రైత్వారీ రేట్లకు తగ్గించి చెల్లించనున్నందువల్ల తిండికే గడవక అతి దరిద్ర జీవనాన్ని గడుపుతున్న రైతులు పొందే లాభమేమీ కాదు. పంటలుపోయి గాని, భూమిభరించలేనంత హెచ్చుగా శిస్తులు వుండటంవల్లగాని, జీవితవ్యయం పెరిగి గాని రైతులు శిస్తులు చెల్లించలేక బకాయీలు పడుచున్నారు ఈ కారణాలు తొలగనంత కాలం, ఎంతతగ్గించినాయైనా శిస్తుబకాయీలను రైతు ఎట్లా చెల్లించగలడు! ఎక్కడనుండి తెచ్చి చెల్లించగలడు ఏ ఏడాది పంట ఆ ఏడాది జీవితపోషణకే చాలనప్పుడు, ఆ పంటనుండే హాలుపాలు శిస్తు, రెండు ఫసలీల బకాయీలు, అనగా మొత్తం మూడు ఫసలీల శిస్తులు ఎట్లా చెల్లించగలడు! అంటే, అప్పో సప్పోజేసియైనా శిస్తుబకాయీలను చెల్లించమని కోరటమన్నమాట! రైతులను వడ్డీవ్యాపారుల విషపుకోరలలోనికి తోలటంగాక మరేమీ కాదిది.

రైతుల కవులుదార్ల తాత్కాలిక రక్షణ చట్టంక్రింద రెండు ఫసలీల పాతబకాయీలను చెల్లించమని ప్రకాశం మంత్రివర్గం విధించింది తిరిగి మరి రెండు ఫసలీలశిస్తు బకాయీలను చెల్లించమని రెడ్డియారు మంత్రివర్గం కోరుచున్నది అంటే రైతు 4 ఫసలీలశిస్తు బకాయీలను చెల్లించునట్లుగా నిర్బంధింప బడుచున్నాడన్నమాట

ఇది "జమీందారీ రక్షణచట్టం" మాత్రమే

మొత్తంమీద ఈ చట్టాన్ని పరిశీలిస్తే తేలేదేమిటి? రైతాంగం చిరకాలంనుండి కోరుచున్నట్లుగా జమీందారీ దోపిడి అంతరించుచున్నదా? భూమి రైతులకీ, దున్నేవారికీ చెందుచున్నదా? ఏబరువులూ, ఏబాదరబందీ లేకుండా, స్వేచ్ఛగా, స్వతంత్రుడుగా వ్యవసాయాన్ని సాగించుటకు రైతుకు అవకాశములు కల్పించబడుచున్నవా? దేశంలో కరువు కాటకాలు లేకుండా పాడిపంటలు వృద్ధియగునట్లు వ్యవసాయం పునర్నిర్మింపబడుటకు పునాది ఏర్పడుచున్నదా? ఇంతకు యీ చట్టం ప్రాతిపదికగా వుపయోగపడగలదా? ఈ చట్టాన్ని పరిశీలించినప్పుడు ఈ ప్రశ్నలన్నీ ఉదయించుట సహజం. వీటికి వచ్చే జవాబులపైననే ఈ చట్టం వుపయోగ, నిరుపయోగములు తేలగలవు

ఈచట్టం పాసయినంతమాత్రాన వ్యవసాయార్థిక విధానంలో వీసమైనా మార్పు కలగదు జమీందారీ, ఈనాందారీ దోపిడీరూపం మారుతుందేగాని ఒత్తిడి ఏమాత్రం తగ్గదు. శిస్తులను వసూలు చేసుకోవలసిన కష్టంకూడా లేకుండా ప్రభుత్వం బాండుల వడ్డీపై బ్రతికే ఒక నూతన పరాన్నభుక్కుల వర్గాన్ని మాత్రమే సృష్టించుచున్నది ఈ 'రెంటియరు' వర్గాన్ని పోషించుటకై రాష్ట్ర సామాన్య ప్రజలు 30 కోట్లరూపాయిలకుపైగా నష్టపరిహారాన్ని చెల్లించుకోవలసివస్తున్నది కాంగ్రెసు హైకమాండు ఆజ్ఞలను కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ అంగీకరించితే మరి 22 కోట్లు ముట్టజెప్పుకోవాలి ఇందుకై అభివృద్ధి పన్ను పేరుతో అదనంగా రైతాంగంపై పన్నులు వేయబడనున్నవి. ఈ విధంగా రైతులపై అదనపు భారాలు పడుటయేగాని జమీందారీ, ఈనాందారీ దోపిడీభారం తగ్గేదేమీలేదు.

ఇందేగాదు: విశాలమగు భూఖండాలు, సారవంతమగు పంటభూములు, కడకు రైతులు కూడా సాగుజేసుకొనే భూములు జమీందారీ ఈనాందారీ వర్గాలకు కట్టిపెట్టబడుచున్నవి ఇందువల్ల రైతులు తమ భూములను పోగొట్టుకొనుటేగాక, కేవలం కవుళ్ళవల్లనే జీవించే నూతన భూస్వామ్యవర్గం సృష్టింపబడుచున్నది ఈ నూతనవర్గం, తన చేతులలోవున్న ధన బలంవల్ల, భూబలంవల్ల పరిశ్రమలలో తమకున్న పెత్తనంవల్ల, వ్యవసాయాన్ని గ్రామజీవితాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొనగలదు. వ్యవసాయదోపిడీ మరొకరూపంలో కొనసాగగలదు.

ఈ చట్టంవలన కౌలుదార్లకు లాభించేదేమీ లేకపోగా పైపెచ్చు వారు తరతరాలుగా సాగుజేస్తున్న భూములను పోగొట్టుకొంటున్నవారౌతున్నారు ఆ భూములకు పట్టాలను తమకే యివ్వాలను కౌలుదార్ల కోర్కెలు పూర్తిగా నిరాకరించబడినవి.

దేశంలో కరువుకాటకాలు వృద్ధియగుటకు, రైతాంగం క్రమక్రమంగా దివాళాతీయుటకు ప్రధానకారణమగు దోపిడివిధానాల్ని అంతమొందింపబడుటలేదు 'దున్నేవానిదే భూమి' అనేహక్కు గుర్తింపబడలేదు. రైతురుణభారం (శిస్తుబకాయీలభారం) రద్దుచేయబడలేదు ఈ చట్టంవల్ల లాభించినదంతా జమీందార్లకు, ఈనాందార్లకూ మాత్రమే

ఎట్టి నష్టపరిహారంలేకుండా జమీందారీ విధానం సమూలంగా రద్దుజేసి, దున్నేవానికే భూమి సంక్రమించే విధంగా భూములను పునర్విభజించడమొక్కటే వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా తొలగించేమార్గం. దానికొరకు రైతు, కూలీలందరూ ఐక్య కంఠంతో నిరంతర ఆందోళన సాగించితేనే సాధ్యమౌతుంది.

అరెస్టులు - దాడులు

18-7-48 వ తేదీన బెజవాడలో ప్రముఖ కోదండరామశాస్త్రిగారి యింటిపై పోలీసులు దాడిచేసి 40 నిముషాలు సోదా జరిపారు తెలుగుపూలు అనే పుస్తకం తృతీయ ముద్రణ పనిమీద వచ్చి అక్కడ వున్న అభ్యుదయ రచయిత వార్ల చిరంజీవి గారిని అరెస్టు చేశారు.

* * *

తెనాలితాలూకా అమృతలూరులో వ్యవసాయకూలీలు సమ్మె చేసిన సందర్భంలో పోలీసులు గ్రామంపై దాడిసల్పి 30 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసి తెనాలి సబ్ జైలులో వుంచారు. ఆ గ్రామంలో పోలీసు ★ స్టేషను పెడతారని ప్రజలు అనుకొంటున్నారు.

14-7-48 వ తేదీన 300 మలబారు పోలీసులు, రిజర్వుపోలీసులు కలిసి వెల్లటూరు, క్రాప, కృష్ణాలంక, గాజుల్లంక గ్రామాలపై దాడిచేశారు.

10-7-48 న భట్లపెనుమర్రు గ్రామంలో దివితాలూకా రైతునాయకులయిన చంద్ర రామలింగయ్యగారిని అరెస్టుచేసి చేతులుకట్టి పోలీసుస్టేషనుకు తీసుకువెళ్లారని తెలుస్తుంది

అవీ - ఇవీ

సీట్ల కొరత

మద్రాసు ప్రధాని శ్రీ రెడ్డియారుగారు ఇంజనీరింగు కళాశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ భవిష్యత్తులో విద్యార్థుల పాత్రను గురించి మాట్లాడారు విద్యాశాఖామంత్రి తన ఉపన్యాసములలో విద్యార్థుల శిక్షణను గురించి ఎడతెగని గా చెబుతున్నారు. అంతే కాని అధికారం ఉన్న ఏ ఒక్కరూ విద్యార్థులను ఎదుర్కొంటూన్న ఏ ఒక్క సమస్యను గురించి నోరు మెదపటంలేదు. మనకు ఉన్న సాంకేతిక కళాశాలలు చాలా తక్కువని అందరికీ తెలుసు. అయినప్పుడు గుంటూరు మెడికల్ కాలేజీలో సీట్లు ఎందుకు తగ్గించారు ? వైజాగ్ కళాశాలలో పెంచటానికి అవకాశం ఉండి పెంచినంతమాత్రాన గుంటూరులో తగ్గించటం దేనికి ? లేకపోతే ఇంకా ఎక్కువమంది మెడిసిన్ చదివే వీలుండేదిగా? ఈ సంగతి వారు గుర్తించినట్లు కనపడదు

సాంకేతిక కళాశాలలలో అలా ఉంటే, మామూలు కాలేజీలలో సీట్లులేక విద్యార్థులు గేట్లదగ్గర పడిగాపులు పడాల్సివస్తోంది. బందరు కాలేజీలో ఇంటర్ సైన్సు గ్రూపులలో 600 పైన చేర్చుకునే వీలున్నా 300–400 దాటి చేర్చుకోనని ప్రిన్సిపాల్ దబాయిస్తున్నారు. దానికి కారణం ఆయనకు 'విధేయత' కావాలట. విద్యార్థి పొడగరి అయితే సీటురాదు బలంగా ఉంటే ప్రిన్సిపాలు గది ఛాయలే పనికిరావు అంతేకాకుండా విద్యార్థి వచ్చిన సెంటరుకూడా కొంతవరకు ఆలోచనీయమే ఇదీ వరస. ఇల్లా తిరిగి ఎందరో విద్యార్థులు చివరకు సీట్లులేక వెళ్ళిపోవల్సి వస్తోంది గుంటూరు ఏ సి. కాలేజీలోను ఇదే విధంగా అనేకమందికి సీట్లు లేక పోయాయి రాష్ట్రమంతటా విద్యార్థుల సంఖ్య పెరుగుతూంటే కాలేజీలలో సీట్లు పరిమితి చెయ్యటం విద్యావ్యాప్తి అని వారికి ఏ విద్యాధికుడు సలహా ఇచ్చాడోమరి ? పైగా రాష్ట్రమంతటా చేర్చుకోటంలో రాజకీయంగా తెలిసిన విద్యార్థులపై ఆంక్షలు పెడుతున్నారని తెలుస్తోంది బందరులో నువ్వు కమ్యూనిస్టువా ? సోషలిస్టువా ? అని క్లాసు పరీక్షలుకూడ జరిపి కొందరిని చేర్చుకోటానికి నిరాకరించారు. ఈ వివక్షత విద్యామంత్రిగారు తీసుకుందని గమనించి ఇప్పటికైనా దిద్దుకోవాలి. వెంటనే విద్యాధికారులు ఏ కాలేజీలో ఎన్ని సీట్లు పెంచేందుకు వీలుందో అన్ని సీట్లు పెంచే ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తాం.

కమ్యూనిస్టుల అరెస్టు: ప్రజలపై దౌర్జన్యాలు

ఆర్యా,

దేశస్థితినంతయు శోచనీయం కాశ్మీరు నిజాం కల్లోలం అల్లాగాయుండగా కమ్యూనిస్టులను పట్టుకోటం అనే పద్ధతిమీద జరుగుతున్న ఘోరం అత్యంత విషాదం. దివిసీమలో దాళ్ళు జలియన్‌ను మించినవంటున్నారు. కృష్ణలో కొన్ని గ్రామాలలో మనుష్యవేట సాగించినారు

28–6–48 తెల తెలవారుచుండగా తేలప్రోలు గ్రామం ముట్టడించినారు. ఆ ఘోరం చూచినవాళ్ళు చెప్పితే వినవలసినదే వ్రాస్తే లాభంలేదు మొన్న (30-6-48) నేను వెళ్లి స్వయంగాచూచి కొందరితో మాట్లాడితిని నాల్గువైపులనుంచి అందినవారిని గొడ్లను తోలినట్లుగా తోలుకొనివచ్చి సత్రమువద్ద బార్లుగా కూర్చో బెట్టి లాఠీలతోను చింతబరికెలతోను షుమారు యాభైమందిని రక్తం వచ్చేటట్టుగా కొట్టి వికృతాకారులుగచేసి గ్రామంలో ఊరేగించిరి దాహం దాహం అన్నవారికి మంచి నీళ్లు యివ్వలేదు. నోటవచించరాని బూతు పదాలుచెప్పి వారిచే పాడించిరి. ఇందు కొందరు స్త్రీలుకూడా కలరు ఇళ్ళల్లో చొరబడి చేసిన ధ్వంసం చెప్ప వీలులేదు వాళ్ళు యింతటి క్రూరాతిక్రూరం ఎట్లుచేసిరో ? ప్రజలెట్లు భరించిరో ?

నాకు తెలిసినంతవరకు ఆ గ్రామంలో కమ్యూనిస్టులుగాని కాంగ్రెసు వారుగాని యదార్థంగా లేరు తమ తమ పాతపార్టీలకు యీ పేర్లుపెట్టి కక్షలు తీర్చుకొనుచున్నారు. ఎంతపాపం. ఈ చిన్న సంగతి ప్రభుత్వం తెలుసుకోలేక పిచ్చికమీద బ్రహ్మాస్త్ర ప్రయోగం చేస్తున్నారు గగ్గోలుగాయుంది. ప్రజలలో యిదా కాంగ్రెసు పరిపాలన, రామరాజ్యం, సత్యం అహింస ? ఎంతో ఆశతో వర్షించునని ఆకాశంకై చూస్తే పిడుగులు పడుతున్నవని విలపిస్తున్నారు. నిజమైన కాంగ్రెసువారికి పరీక్ష. ప్రజలు యిదియా మీ బోధయని దూషించుట గాక ఏమిచేయుటకైన సిద్ధపడుచున్నారు అంతకంతకు ద్వేషం పెరిగిపోతున్నది. అధికారుల పద్ధతి బాగులేదు ఆలన పాలనలేదు మంచివారలను కమ్యూనిస్టులని పేర్లిచ్చి బాధించువారు కూడ గలరు. మంత్రులలో దయాదాక్షిణ్యములుగల సహృదయులు యీ మహోపద్రవం రాకుండా చూచెదరు గాక ఇంతకన్న పుణ్యకార్యం యుండబోదు

దేశంలో గ్రామాలలో ఘోష, గగ్గోలు నిజాంవారు యిటువస్తుంటే వీరెచటికి పోవలెనో తెలియదు స్థితి భయంకరంగా యుంది

ఒక కాంగ్రెస్‌వాది.

* * *

ఉపాధ్యాయులపై చర్య

మలబారులోనూ, ఇతరాత్రా విద్యాలయాలలో కమ్యూనిజం ప్రచారం చేస్తారనీ, చేస్తున్నారనీ, నెపంమీద శిక్షణ చర్యఅంటూ జీతాలనివ్వక యే సర్టిఫికెట్లు రద్దుచేయటం జరుగుతోంది. ఇదే కర్నూలు జిల్లాలో కూడ జరిగింది కాంగ్రెసు మంత్రులు వ్యక్తులకు అభిప్రాయాలు కూడా ఉండరాదనే ధోరణికి దిగారనడానికి ఇంతకంటె నిదర్శనం ఏంకావాలి

S S L C పరీక్షలు

ప్రభుత్వం మార్చిలో తప్పినవారికై అక్టోబరులో S S L C పరీక్షలు పెడుతోంది. దీనికొరకు విద్యార్థులుఎన్నాళ్ళగానో ఆందోళన చేస్తూవచ్చారు. ఇప్పుడు అక్టోబరులో పరీక్షలు పెట్టడం సంతోషించవలసిన విషయమే కాని విద్యార్థి ఏ సబ్జక్టులలో మార్చి పరీక్షలో తప్పాడో వాటిలోనే అక్టోబరులో పరీక్ష ఉంచుటకు బదులు అన్నిటిలోనూ పరీక్ష పెట్టారు ఇంటర్ బి. ఏ. లలాగ సబ్జక్టుకు అందులోనే పరీక్షజరపాలని ఆందోళన చెయ్యాల్సిన అవసరం ఎంతో ఉంది

(2 వ పేజీ తరువాయి)

తెలుగులో విద్యగరిపి ప్రభుత్వం వారి సహకారాన్ని పొందలేదు. వారిలో ఆంధ్ర జాతీయ చైతన్యము నభివృద్ధి జేయుటకు గూడ యీ చర్య సాయపడదు. జాతీయ చైతన్యం ముస్లిములలో అభివృద్ధినొందు వరకు ముస్లిములు తగినసంఖ్యలోనున్న చోట్ల విద్యాలయాలలో ప్రత్యేక సెక్షన్లను ఏర్పరచి వారికి ఉరుదులో విద్యగరపవలసి యుంది ఇదేసమయంలో ఆంధ్ర ప్రజల భాష తెలియనిది ఆంధ్ర ప్రాంతములో ఎట్టిఉద్యోగము నిర్వహించ సాధ్యపడదని స్పష్టపర్చి వారిని ఆంధ్రజాతి భాషఅయిన తెలుగును చదువుకొనవలసిన ఆవశ్యకత గుర్తించునట్లు జేయవలసియుంది. ఈచర్యలను అనుసరించి తన విధులను నిర్వహించుటకు బదులు - మైనారిటీలకు వారిభాషలో విద్య, రిపే ప్రధాన సూత్రాన్ని తిరస్కరించి ప్రభుత్వం త కర్తవ్యమును విస్మరిస్తుంది.

మాతృభాషలో విద్యగరపాలన్న ప్రధాన విద్యాసూత్రాన్ని ప్రభుత్వం గుర్తించినప్పుడే మైనారిటీల విజ్ఞానాభివృద్ధికి ప్రభుత్వం ఎట్టి ఆటంకాలు కలిగించదని గ్యారంటీకాగలదు ఈ సూత్రాన్ని అంగీకరించుటకుబదులుతిరస్కరించుటయన్న మైనారిటీల విద్యను తిరస్కరించుటయే. ప్రాంతీయ భాషా సూత్రంతో నేడు ఆంధ్రులకు మద్రాసులోను, తమిళ జిల్లాలలోను జరుగుచున్న అన్యాయమే దీనికిస్పష్టమైన ఉదాహరణ. విద్యాసూత్రాన్ని ప్రజలతో అంగీకరించి అమలు జరుపువరకు రాష్ట్రీదురభిమానులు ప్రాంతీయభాషా నిర్ణయాన్ని అనుకూలంగా తీసుకొని మైనారిటీల విద్యపై దండయాత్రలు జరుపక మానరు

ఆంధ్ర ప్రజలు, విద్యావంతులూ, విద్యార్థులు యీ ప్రాంతీయ భాషద్వారా విద్యాభోధన పేరుతో ఆంధ్రజాతికి జరుగుతున్న అపచారాన్ని గుర్తించి-మాతృభాషలోవిద్యాభోధనన్నసూత్రాన్ని ప్రభుత్వం అమలుజరపాలని ఆందోళనజేయ కోర్తాము ఇదొక్కటే అన్నిజాతుల ప్రజల విజ్ఞాన వికాసాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని స్పష్టపర్చగలదు

జులై-29 న నిర్బంధ వ్యతిరేకదినం జరపండి విద్యార్థి ఫెడరేషన్‌పిలుపు

దేశంలో నలుమూలలా నిర్బంధ విధానం రోజురోజుకు ఎక్కువ అవుతోంది. లాఠీలు, అరెస్టులు, డిటెన్షన్లు, తుపాకీ కాల్పులు, పోలీసుల పశుకృత్యాలు, నిత్య కృత్యాలై పోయాయి అనేకమంది విద్యార్థి నాయకులు, కార్మిక, కర్షక నాయకులు కారణం లేకుండా జైళ్ళలో నిర్బంధించ బడ్డారు ప్రజలయొక్క కనీస పౌరసత్వ హక్కులకు కూడా రక్షణ లేకుండా పోయింది ప్రజలయొక్క న్యాయమైన కోర్కెలను తీర్చడమే సరియైన పరిష్కార మార్గమని గుర్తించకుండా నిర్బంధ విధానాన్ని తీవ్రతరం చేయడం జాతీయప్రభుత్వాలకు సిగ్గుచేటు సభ్యత విడచి స్త్రీలను కూడా వివస్త్రలుగా చేసి కొట్టించడం కంటె సిగ్గుచేటు మరొకటి వుండదు బీహారు జైల్లో రాజకీయ ఖైదీలిద్దరుమరణించారంటే, కాన్పూరులో విద్యార్థి కార్మిక నాయకులు కనీస స్వాతంత్ర్యాలకొరకు నిరసన వ్రతం సాగిస్తున్నారంటే ప్రభుత్వం రాజకీయ ఖైదీలయెడ యెంత నిర్లక్ష్యం ప్రవర్తించుచున్నదో బోధపడుతున్నది. ప్రజల జీవితానికి రక్షణ లేకుండా చేసిన ప్రభుత్వాల నిర్బంధ విధానాన్ని నిరసించుతూ ఆనిర్బంధ విధానానికి స్వస్తి చెప్పమని వీలైన చోట్ల విద్యార్థి యూనిట్లన్నీ సభలు జరిపి తీర్మానాలు టెలిగ్రాములు ప్రధాని రామస్వామి రెడ్డియార్‌కు, అవినాశ లింగానికి నెహ్రూకు పంపాలి. సభలు జరపడానికి వీలు లేని చోట్ల యూనిట్లు తమ అసమ్మతిని తీర్మానాల ద్వారా పై మంత్రులకు పంపాలి

సత్యపాల్ డాంగ్

అధ్యక్షుడు

అన్నదా శంకరభట్టాచార్య

కార్యదర్శి

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్.

(16వ పేజీ తరువాయి)

కమ్యూనిజం అంటేఏమిటి? వర్గబేధం లేని సంఘం - కృషిచేయదగ్గ ఆశయం. దానితో నాకున్న బేధమల్లా హింసామార్గంలో దానిని సాధించటంలోనే."

పది సం॥ లనుంచి, తప్పుగానో - ఒప్పుగానో - చిన్నపిల్లలగానో-కాని పట్టుదలతో - కమ్యూనిష్టులు ఆ ఆశయసిద్ధికై బహిరంగంగా పనిచేస్తున్నారు వారి ప్రధాన ఆయుధం - ప్రచారం గానికిసహాయం కార్మిక కర్షక ఐక్య పోరాటాలు - బహిరంగ ప్రదర్శనాలు.... ఎన్నికలలో పాల్గొన్న గొంతులుకోసే హత్యకారులు కాదు వారు. హింస ఉపయోగిస్తురని, ఉపయోగించే ప్రయత్నాలు చేస్తున్నారని-ఆయుధాలు పోగుచేస్తున్నారని వారిపై అభియోగంచెప్తున్నారు.

అదే అభియోగమయితే వారిని విచారణకు పెట్టాలి వారిపై తెచ్చిన అభియోగం నిజమని రుజువుచేసి శిక్షించాలి. కాని వారిని డిటెన్యూలుగా ఉంచినంతకాలం ప్రజలు ప్రభుత్వం చేస్తున్న ఈ దుండుడు పనులను అనుమానాస్పదంగా చూస్తునేవుంటారు ఈ లోపలనే అనేకులు జైలులో మృతినొందుతున్నారు యవ్విధంగానూ పనిచేస్తున్నాడని అనుమానించటానికి కూడా వీలులేనటువంటి స్థితి-మృత్యుశయ్యపై చివరి క్షణాలలోవున్న వ్యక్తిని-అదే స్థితిలో పోలీసులు అరెస్టుచేసినట్లుగా ప్రభుత్వమే ఒప్పుకుంటోంది ఆ వ్యక్తి కమ్యూనిస్టు అవటంవల్లనేనా ?......

ఈమాదిరి నీచమైన పనులతో ప్రభుత్వం పౌరహక్కులపై దాడి చేస్తూ సాధారణ న్యాయాన్ని పొందేందుకు వీలులేకుండా చేస్తూ ఎంతోకాలం మన్నలేదు అటువంటి ప్రభుత్వమనుగడ అనుమానాస్పదం. ఏ ప్రభుత్వము విచారణలేకుండా జైలులో పెట్టిందో, ఆ ప్రభుత్వమే విచారణకు ప్రజలముందు వుంటుంది

అజాద్ కాలం

జూన్ 5-48

(8 వ పేజీ తరువాయి)

లోనే ఉంటాడు. పండించినది అప్పుక్రింద పాలుక్రింద యజమానికివ్వటం, మళ్ళీ పంట గాక అప్పుచెయ్యడం. ఇదీ యజమాని సంపాదన కరస.

మొదట్లో లీకి ఉండేందుకు ఒక గుహ వుండేది. దానికి యజమాని యేమీ అద్దె తీసుకునేవాడు కాదు. కొంతకాలానికింకో పాలేరు రావటంతో యజమానికి అద్దె కాజేయాలని బుద్ధిపుట్టింది. లీ ఇంకో గుహ తొలుచుకుంటే కిటికీకి గుమ్మానికి కర్ర యిస్తానన్నాడు. అసలు ఆ గుహాలో జంతువులు కాదు మనుష్యులుంటారనేందుకు నిదర్శనం ఆ కర్రే. అయితే లీ కష్టపడి గుహ తొలిస్తే శీతాకాలంవచ్చినా కర్ర యివ్వనేలేదు యజమాని. ఆ శీతగాలులలో అలాగే అవస్థపడి మళ్ళీ శీతాకాలానికి వాళ్ళ కష్టంతోనే కర్ర కొనుక్కున్నారు లీ కుటుంబం.

లీ పనితనంచూసి యజమాని లీని తన దగ్గరే బంధించాలనుకున్నాడు. అందుకని పది సంవత్సరాలు పనిచేస్తే పెళ్ళి చేస్తానన్నాడు. పెళ్ళి చేసుకోవాలంటే ఓలి ఇవ్వాలి. లీ ఎక్కడనుంచి ఇవ్వగలడు. ఇదే అవకాశం తీసుకున్నాడు యజమాని.

కాని లీకి పది సంవత్సరాలంటే చాలా ఎక్కువనిపించింది. "అయిదు సంవత్సరాలు అయితే.." అన్నాడు. కాని యజమాని ఒప్పుకోలేదు. మరోవిధంగా చెప్పాడు యజమాని "పెంచుకుంటాను నాకొడుకువైతే" అని. లీ దానికసలంగీకరించలేదు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. ఆస్తిపాస్తులు గల అతను పెంచుకుంటానంటే ఇంత తెలివితక్కువగా ప్రవర్తించాడేమా అని. అతనిని అడిగాను. ఆస్తిపాస్తులంటే అతనర్థం వేరు. "యజమానికి ఒక కొడుకున్నాడు. నల్లమందుభాయి. నేనతని తమ్ముడనైతే నల్లమందుభాయి కొరకు కూడా నాజీవితకాలం పనిచేయాలి. నా పిల్లలు నా తండ్రి రక్తంకాక నా యజమాని సంతు అవుతారు. దాంతో వాళ్ళు ఊడిగం చేయాలి .. నా తండ్రి విత్తనాన్ని అమ్ముకోటంకంటే, నా తల్లితో గలిసి చావటం మేలు."

కనకనే పెళ్ళికూడా లేకుండా 1935 లో విప్లవందాక పనిచేస్తూ వచ్చాడు. విప్లవం అతనిని మనిషిని చేసింది. "జనవరిలో పట్నం నుంచి కార్మికులొచ్చారు. మనం పండించగలిగినంత పండించాలన్నారు. ప్రతిఫలం యజమానికి పోదన్నారు. దానితో నేను 25 ఎకరాలు సేద్యం చేశాను. కష్టించాను. అక్టోబరులో భూమిపంపకంలో ఆ 25 ఎకరాలు నా సొంతమైంది. పూర్వం నేను కష్టించినా అది యజమానిది. ఇప్పుడు విప్లవం అది నాకు బహుమానంగా ఇచ్చింది. అది నాది" అన్నాడు లీ.

పొలంకంటే కూడా మించిన బహుమానం యిచ్చింది విప్లవం అతనికి సంసారగౌరవం యిచ్చింది – "విప్లవం నాకు భార్యనిచ్చింది. 20 డాలర్ల ఖర్చుతోనే, నాకు పెళ్ళయింది. ఆంతకుముందెప్పుడూ నాకు భార్య వస్తుందనే ఆశలేదు" అన్నాడు లీ

అరే! విప్లవం భార్యలనెలా ఇస్తుంది ఓలి సవకయింగా అని ఆశ్చర్యపడి అడిగాను "ఆమె తండ్రికి తెలుసు నాకు ఇప్పుడు పొలంవుందని. అదీగాక పూర్వం ఓలి ఇచ్చి తెచ్చుకున్న స్త్రీ ఇష్టమున్నా లేకపోయినా భర్తకి బానిసగా ఉండాలి. ఇప్పుడు అలాకాదే. ఇష్టం లేకపోతే, భార్య భర్తనొదిలెయ్యవచ్చు. భర్త భార్యనూ వదిలెయ్యవచ్చు. దాంతో ఓలి ప్రాముఖ్యత తగ్గిపోయింది. స్త్రీ యిప్పుడు బజారులో వస్తువు కాదుగా ఓలితో కొనుక్కోవటానికి" అన్నాడు లీ.

నా కాశ్చర్యం కలిగించేలా ఒక్కసారిగా అతని ప్రణయాన్ని గురించి చెప్పటం ప్రారంభించాడు "పెళ్ళికూతురును పల్లకీలో మా యింటికి తీసుకువెళ్దా మనుకున్నాం. పల్లకి మోయటానికి నలుగురు కూలీలు కావాలి. అలా నలుగురి కష్టాన్ని దేశ సంపదకు పనికిరాకుండా చేయడం దోచుకోవడం అవుతుంది. అటువంటిది జరగటానికి వీల్లేదు. నాకు ఒక కంచరగాడిద ఉంటే దానిమీదే తీసుకొచ్చా. సాధారణంగా రెండు ఉంటే వాటికి సవారీవేసి కుర్చీలో పెళ్ళికూతురును తీసుకొచ్చేవాణ్ణి. కుర్చీలో తీసుకొచ్చినట్లుగా లేకపోయినా ఎర్రటి వస్త్రం మేలిముసుగుగా వేసుకుని ఎంతో అందంగా వుంది ఆమె .." లీ యెంతో ఆనందంగా నవ్వుతున్నాడు. పరాయిస్త్రీతో తన భార్యనుగురించి మాట్లాడడం అదేదో సరియైన పని కాకపోయినా అని అనుకునేలా త్రుళ్ళిత్రుళ్ళి నవ్వుతున్నాడు. ఆమె ఎర్రని మేలిముసుగుతో ప్రయాణం చేస్తున్నట్లు - తన స్త్రీ వస్తోన్నట్లు - తన సంసారానికి మాతృక వస్తోన్నట్లు - తన కళ్ళ ముందర చిత్రించుకుంటున్నట్లుగా యేదోగా గాలిలోకి చూస్తున్నాడు లీ. పూర్వయుగపు ఆఖరి చిహ్నాన్ని అతను బద్దలుచేశాడు. అతనికి స్త్రీ బానిసకాదు. తన స్త్రీని తను ప్రేమిస్తున్నాడు. ఇదంతా ఒక పరాయి దేశస్థురాలు తెలుసుకుతీరాలి అన్నట్లుగా ఆ ఒదం వెలిబుచ్చాడు.

"నీవు మావోని కలవటం ఎలా సంభవించింది?" అని అడిగాను. సమాధానం చెబుతోంటే లీ ముఖం విప్పారింది. మెరుపు మెరిసినట్లుగా సంతోషం సంభ్రమంగా తొణికిసలాడింది.

"ఎందుకంటే... చైర్మన్ మావ్ అమెరికన్ విమానంలో చుంకింగ్ వెళ్ళాడు...."

నాకు తెలుసు 1945లో అమెరికన్ రాయబారి హర్లే విమానంలో జంగ్-కై-షేక్‌తో రాయబారాలకి చుంకింగ్ వెళ్ళాడు. దానికీ దీనికీ సంబంధం ఏమిటో నాకు వెంటనే అర్థం కాలేదు.

"మావ్ చుంకింగ్‌లో ఎక్కువకాలంఉంటే మేం ఎంతో ఆతురతపడ్డాం. జంగ్-కై-షేక్ అతన్ని బంధిస్తే - అమ్మో ఎంతఘోరమైన జరుగుతుంది. 'మావ్ భూమిచ్చాడు. పని చేయటం నేర్పాడు. ఒకరికొకరు సహాయం చేసుకోవటం అలవాటు చేశాడు. మావ్ లేకపోతే ఎన్నికలేలేవు కష్టజీవికి గౌరవమేలేదు. మళ్ళీ భూస్వాములు తిరిగి వచ్చినా రావచ్చు. మళ్ళీ నేను అనికృష్టపు పాలేరు బ్రతుకు...'. ఇంతలోనే యింగ్ వచ్చి మావ్ తిరిగి వచ్చాడని శుభవార్త చెప్పాడు. అప్పుడు మావ్, చూటేలకోసం ప్రత్యేకం కొంత భూమి ఎక్కువ పండించాలనుకున్నాం. వారు స్వయంగా పండించేందుకు వారికి ఎన్నో పనులున్నాయి మరి. అలాగే ఎక్కువపొలం సేద్యం చేశాం. 11 బుషెల్సు గోధుమపండించాం. ఇద్దరికీ అది సం॥ రానికి సరిపోయింది. అది ఇచ్చేందుకేవచ్చా. ఇప్పుడు నాకెంతో సంతోషంగా ఉంది"

లీ కళ్ళు కాంతివంతంగా మెరుస్తున్నాయి. "నేను మావ్ తో ఒకరాత్రి గడిపాను. చూటేతో నిన్న గడిపాను. చైర్మన్ మావ్ నాకు ఒక పొట్లం పంచదార, కొన్నిబిస్కట్లు

(మిగతా 14 వ పేజీలో)

(13 వ పేజీ తరువాయి)

బహుమానంగా ఇచ్చాడు జనరల్ మాకే, తనుస్వయంగా వేయించిన టొమాటోలు, ఇచ్చారు అతనింట్లోనే భోజనం. జనరల్‌తో కలిసి వరి అన్నం తినటం - అందులో ఒక సామాన్య రైతు, మా సంఘం నూతనమైంది. మాది క్రొత్త జీవనం" అన్నాడు లీ.

ఇంకా లీ జీవితాన్ని గురించి అడిగాను. లీకి విప్లవంలో వచ్చింది 25 ఎకరాలు అయినా అతనికిప్పుడు 60 ఎకరాల పొలముంది. అందులో 5 ఎకరాలు కొత్తసాగు మిగతాది ఇతరులక్కొన్నాడు

"ఇతరులెందుకమ్మారు" అని అడిగాను

"ఎందుకంటే...వారికి అదృష్టం బాగుండలేదట ఇక్కడ. పిల్లలు చనిపోవటం-పంటలు పండకపోవడం..."

"అయితే నీకుమాత్రం కాదని అనుకుంటున్నావా" అన్నాను.

"నేననుకోవటం వారి పంటలు పాడవటం ఎరువులు సరిగా వేయక నాకు గొర్రెమంద వుంది కొద్దిదైనా నేను ఎరువుకట్టాను. పంటపండుతోంది"

"నీకెంతమంది పిల్లలు" అని అడిగాను

"నలుగురుండాల్సింది—ఒక్కడే— కొడుకు బాగావున్నాడు" లీ ముఖంలో గంభీరతకనిపిస్తోంది. "నేనది ఈస్థలమహాత్యమనుకోను హాస్పటలులో డాక్టరమ్మచెప్పింది...'నీళ్లలో ఏదో జబ్బువుంది, కాచుకుతాగమని' మేమిప్పుడు కాచుకునితాగుతున్నాం అబ్బాయి కులాసాగానే యున్నాడు." అన్నాడు లీ.

బ్రహ్మలిఖితం అని చెప్పే శాపాల్నికూడా అధిగమించాడు లీ. గొడ్డుగా బ్రతికిన మనిషి శాస్త్రీయంగా మానవునిలా జీవించటం నేర్చుకున్నాడు లీ కుటుంబంలో 18 మంది వున్నారు తల్లి, చెల్లెలు, నలుగురన్నదమ్ములు వారి భార్య పిల్లలు -అంతా- గంపెడంత సంసారం. నేను ఆశ్చర్యపోయా- 'ఇందరున్నా ఇద్దరు యితని క్రింద కూలికి పని చేస్తున్నారని'విని, అప్పుడు నేనన్నా "పూర్వం భూస్వామికీ 60 ఎకరాలుఉంది. నీకూఉంది. నీక్రింద పనివారలకునీ భూమిని పంచుతే"అని.

చిలిపిగా తమాషాకారి అన్నట్లు నవ్వాడు. నేనేదో తన్ని హాస్యం పట్టించానుకున్నట్లు మాట్లాడారు నేను అంతటితో వదలక 'నీకూ ఇదివరకు భూస్వామికి తేడా ఏమిటి అన్నాను. ఏదో తెలియని బాధపడ్డట్టుగా "చాలా ఉంది. కావలసినంత ఉంది అతను సోంబేలు. నేను రెక్కలు విరుచుకు పని చేస్తాను"అంటూనే కుర్చీలో జారిగిలబడి మళ్లీ అందుకుని చర్చ జరుపుతున్నట్లుగా "అతను దోచుకున్నారు పనివారలను పస్తులు పడకొట్టాడు అతనిచ్చేదానికి ఎన్నో రెట్లు ఇస్తున్నా నేనివ్వటం కాదు - వాళ్ళే తీసుకుంటున్నారు జబ్బులు లేకుండా మాతోపాటు వాళ్ళకీ తాగటానికి వేడి నీళ్లిస్తాను పొగాకు తీసుకుంటారు..." అంటూ ఇంకా ఏదో చెప్పాలని తహతహపడ్డాడు తన ఊహలను మాటలలో చెప్పలేకపోయాడు. అతని రైతు హృదయం అక్షరాలలో కనిపించకపోయింది చేతలలో అతను కష్టజీవి ఒక్కసారిగా పైకుబికిన వెల్లువలా "నేను చదువు రానివాణ్ని నేను ఎక్కువగా విడమర్చి చెప్పలేను. కాని చాలా తేడా ఉంది. నేను పొలంలో వడ్డివంచి పని చేస్తాను" అన్నాడు.

నేను తేడా ఉందని ఒప్పుకునేదాక అతను వ్యాకులపాటుగానే ఉన్నాడు. ఒక విషయం మాత్రం రూఢి. లీ భూస్వామిగా ఉండలేదు. యజమాని అధికారాన్ని అసహ్యిస్తాడు పూర్వపు రోజుల్లో భూస్వామి అనిపించుకోవటమే గౌరవం కావచ్చు. ఈ కాలములో ఇతరుల కష్టాన్ని దోచుకోవాలనే వాడికి పుట్టగతులులేవు. కష్టించటం గౌరవం తర్వాత తెలిసిందినాకు- 'పాలేర్లను, కూలీలను పెట్టుకోటాన్ని నిరుత్సాహపరుస్తూ సమిష్టి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారని' లీ సమిష్టి వ్యవసాయానికి మొదటిపెట్టు

విప్లవంలో పుట్టిన రైతుబిడ్డ లీ. దోపిడీ నశించాలని కోరే అమాయకజీవి. సేద్యంతో దేశ సౌభాగ్యం పెంచిన కష్టజీవి, విప్లవం పెట్టిన బిక్ష అన్నదాత లీ.

ఆకలికి ఆగలేక ఆత్మహత్యా ప్రయత్నం

నెల్లూరుజిల్లా ఆత్మకూరుతాలూకా కావలి యడవల్లి గ్రామంలో జూన్ నెల 24 వ తా ఒక రైతు తిండిలేక ఆత్మ హత్యకు పూనుకున్నాడు. ఆస్తిపాస్తులు పోగొట్టుకొని వృద్ధాప్యంలో కూలీ చేసి బ్రతుకుతుండే కుటుంభం ఇది కూలీనాలీకూడా యెండాకాలం కావున దొరకలేదు. అప్పు ఇచ్చేవారు అసలే కానరాలేదు. కొంప కూడాలేని ఆబీద వృద్ధ దంపతులకు అన్నెవరిస్తారు! ఇతరుల పంచన తలదాచుకొంటుండేవారు యీమధ్య పని లేకపోవడం ధాన్యపు ధరలు విపరీతం కావడం ధాన్యం కనుపించక పోవడంతో యీ వృద్ధ దంపతులు పస్తులు పడుండవలసి వచ్చింది 24వ తేదీనాటికి 3 రో. తిండిలేక మాడారు ఆకలికి తట్టుకోలేక 24 వ తారీకున గొంతుకు వురివేసుకొని వ్రేలాడదీసుకొన్నాడు ఆవృద్ధుడు గొనవూపిరితోవురిలో మూలుగుచున్నాడు భార్య కనుక్కొని గోలచేసింది. దానితో చుట్టుపట్ల వారు ప్రోగయి ఆయున్ను రక్షించారు తరవాత గ్రామంలోని కమ్యూనిస్టులు, రైతుసంఘం వారు ఇల్లు ఇల్లు తిరిగి కొంతధాన్యాన్ని వసూలు చేసి ఆ ఆకలికి మాడే వృద్ధదంపతులకిచ్చారు.

ఇట్లు
యడవల్లి గ్రామ రైతుసంఘం
29–6–48

హెచ్చరిక

చందాదారులు తమ కంప్లెయింటులు పంపేటప్పుడు తమ చందా నంబరును తెలుపవలెను.

—మేనేజరు

(14వ పేజీ తరువాయి)

చేతికందిన ఆయుధాలతో శత్రువు సేవిధంగా యెదుర్కోవాలో వారికి శిక్షణ గరప బడుతుంది.

వారికి ప్రియమైన ఆయుధం యేమంటే కారపుపొడి. శత్రువు దగ్గరకు రాగానే ఒక గుప్పెడు కారం వాళ్ళ కళ్ళల్లో కొట్టి శత్రువును దిగ్భ్రమ పరుస్తారు. వెంటనే పురుషుల దళం వచ్చి శత్రువును ముఖాముఖి ఎదుర్కొంటుంది. తెలంగాణ స్త్రీలు నూతనంగా చైతన్య పొంది శత్రువుల చేతులలో పడ్డప్పుడు వాళ్ళు పెట్టే నరకయాతనలన్నింటినీ అనుభవించుతున్నారేగాని ఒక్క రహస్యాన్ని అయినా బయటపెట్టడంలేదు. కష్టాలకు వెరచి వెనుకంజ వేయడంలేదు. పండిపోయిన ముసలమ్మలు ప్రజాపుద్యమంకొరకు తమ ముద్దుబిడ్డలను అర్పించటానికి సిద్ధమైన గాథలనేకం. ఒకరోజున ఒక గ్రామంలో ఆంధ్ర మహాసభ నాయకుడొక సమావేశంలో ప్రజ లేవిధంగా పోరాడాలో, యితర విముక్త ప్రాంతాల్లో పొలాన్నిదున్నే కష్టజీవు లేవిధంగా భూమిని సంపాదించుకుందీ వివరించుతున్నాడు. మధ్యలో ఒక ముసలమ్మ లేచి "నాకు ముగ్గురు కొడుకులున్నారు. వారిలో యిద్దరిని మీ సైన్యానికి యిస్తాను. దేశముఖులాక్కున్న నా 30 యెకరాల భూమిని నా కిప్పించేటట్లయితే నేను యెటువంటి త్యాగం చేయడానికైనా సిద్ధంగావున్నాను" అని చెప్పింది.

పురుషులతోబాటు స్త్రీలు పోరాటం సాగిస్తున్నా స్త్రీలకు కొన్ని ప్రత్యేకమైన పనులున్నాయి. గెరిల్లాలను, నాయకులను నైజాంగూండాల కళ్ళబడకుండా కాపాడటం. వారంటే స్త్రీలకు ప్రత్యేకంగా అభిమానం. యెందుకంటే వాళ్ళు శత్రుమూకలను గ్రామాల నుండి తరిపివేయడమే గాకుండా, గ్రామాలలో ఒక నూతన జీవనాన్ని ముఖ్యంగా స్త్రీలకు ఒక నూతన జీవితాన్ని వారు కల్పించారు. ఇకనుండి స్త్రీలు నీచంగా చూడబడరు. పురుషులతోబాటు మానవహక్కులు కలిగి గౌరవించబడతారు.

ఎవరిముందైతే స్త్రీలు అవమాన పరచబడేవారో, యెవరికి దాస్యం చేయడానికైతే తమ కుటుంబాలు బానిసత్వంలో అలమటించవలసి వచ్చేదో, అటువంటి దేశముఖులు, జాగీర్దారులు ప్రజాకోర్టులో శిక్షింపపడ్డారు. వారికున్న వందల కొలది యెకరాలు ప్రజలకు పంచబడ్డవి. అప్పులన్నీ రద్దుచెయ్యబడ్డవి. తెలంగాణ స్త్రీ కళ్ళముందే కడుపునిండా తిండీవుండే నూతన స్వతంత్ర జీవనం గ్రామాలలో ప్రారంభమవుతున్నది.

నూతనజీవనానికి కారకులైన ప్రజానాయకులను వారిని నిత్యం వేటాడుతుండే శత్రువునుండి కాపాడుతుండాలి. నాయకుల ఆచోకీకొరకు యెన్ని బాధలుపెట్టినా ఒక్క విషయాన్నైనా బయటపెట్టకుండా వుండాలి. ఒకసారి కొందరి రైతుస్త్రీలకు ఆంధ్రమహాసభ ఆర్గనైజరు ఆత్మరక్షణ శిక్షణ యిస్తున్నాడు. మధ్యలో హఠాత్తుగా పోలీసు ఆ యింటిమీద బడి "తలుపు తెరవండి" తలుపుతట్టడం ప్రారంభించారు.

యేం చేయాలి? యెట్టి పరిస్థితులలోను తమ శిక్షకుని పోలీసుల కంటబడకుండా కాపాడాలి. యెలా కాపాడాలి? వెంటనే వారికొక వుపాయం తట్టింది. వెంటనే శిక్షకుని నేలమీద పడుకోబెట్టారు. ఆయనమీద కొంత గడ్డివేసి తెల్లటిగుడ్డ కప్పారు. ఆ గుడ్డ మీద పూజాసామగ్రి పెట్టారు. వెంటనే పాటలు, భజనలు ప్రారంభించారు. ఒకామె వెళ్ళి తలుపు తెరిచింది. పోలీసులు లోనికివచ్చి కిందా, మీదా ఇల్లంతా గాలించారు. ఆలస్యం చేశారనే కోపంకొద్దీ ఆ స్త్రీలను తొక్కుకుంటూ నడచారు. కాని ఆ ముష్కరులకు వారి నాయకుడు చిక్కలేదు. పోలీసు వెళ్లిపోయింది. వీళ్ళంతా అమితానందం పొందారు.

ఇంతవరకు నైజాం నిరంకుశత్వంలో అజ్ఞానంలోను, బానిసత్వంలోను నలిగిపోతూ పోలీసుల పశుకృత్యాల నెదిరించడానికి ధైర్యం చేయని స్త్రీలుఈరోజున సాగిస్తున్న సాహస కృత్యాల్లో ఇవికొన్ని మాత్రమే. ప్రజాసైన్యాన్ని "మానసైన్యం" అని అప్యాయంగా పిలుస్తారు. ఆ ప్రజాసైన్యమే తెలంగాణా స్త్రీలలో అపూర్వ చైతన్యాన్ని తీసుకొచ్చింది. ఆ 'మానసైన్యం' వచ్చినప్పుడల్లా స్త్రీలు వారికి హారతి యిచ్చి తమ వీరపుత్రుల నొసట వారి తుపాకులమీద కుంకాన్ని పెడతారు.

వాళ్లు తమ గాజులను, నగలను తమ బిడ్డలు నూతనాయుధాలు కొనుక్కునేందుకు త్యాగం చేస్తున్నారు. తమకుకూడ తుపాకులిచ్చి వాటిని ప్రయోగించడం నేర్పాలని వత్తిడి చేస్తుంటారు. ఒక ముసలమ్మ తన కొడుకుని పిలచి "నాయనా-నీ తుపాకిని ముట్టుకోనీబాబూ, ఇంతవరకు అది ప్రజలను చంపడానికి వుపయోగించబడింది. ఇకనుండి అది నిరంకుశులను, పెత్తందార్లను, మన శత్రువులను చంపుతుంది" అని అంది. నూతన తెలంగాణ స్త్రీ యిటువంటిదే. అనంతత్యాగం ద్వారా తాను సాధించుకున్న హక్కులను, భయంకర పోరాటంద్వారా తాను పురుషులతో పాటు పొందిన సమానతను ఆమె గుర్తించింది. వాళ్ళనినాదం యిప్పుడొక్కటేఒక్కటి "ఆయుధాలు, ఆయుధాలు." యెందుకు? ప్రజాకంటకులను శాశ్వతంగా పారద్రోలేందుకు, హైద్రాబాద్‌ను నిజమైన ప్రజల హైద్రాబాదుగా మార్చేందుకువారికిఆయుధాలిమ్మంటున్నారు.

(7 వ పేజీ తరువాయి)

చేరారు. వీరు కమ్యూనిస్టుల ఘోరదురంతాల నుండి ప్రజలను రక్షించటానికే హోమ్ గార్డ్సులో చేరారట. ప్రజలను భయభ్రాంతులను చేసి ప్రజలనుండి సాధ్యమైనంతవరకు లంచాలు గుంజటానికే యీ హోమ్‌గార్డ్సు వుపయోగిస్తారు. కాటూరు గ్రామంలో అనేక మందివద్ద యీ లంచాలు వసూలు చేశారు. ముఖ్యంగా యిప్పుడు ఆ హోమ్‌గార్డ్సు సభ్యులుగా యున్నవారు యిదివరలో దోపిడి గాండ్రు, లంచగొండులు, జూదగాండ్రు. ఇటువంటి లంచగొండి దేశభక్తులను కాంగ్రెసు ప్రభుత్వం యెట్లా హోమ్‌గార్డ్సులో చేర్చుకుందా? అని విచారంగావుంది.

పైపెచ్చు ఇవన్నీ కమ్యూనిస్టు దురంతాలని ప్రచారం చేస్తున్నారు. అబద్ధ ప్రకటనలతో దినపత్రికలు నింపుతున్నారు. రాసిందే చెడరాసి 14 పేజీల కరపత్రాలు వేసి, అవి పంచుతూ డబ్బులుకూడ వసూలుచేస్తున్నారు. కాని ప్రజల కళ్ళు కప్పటం వీరనుకున్నంత తేలికపని కాదు.

Regd. No. M. 4826 **NAVAYUGA** **As. 3**

ఎవరికి న్యాయం

మతోన్మాదులకా? ప్రజానాయకులకా?

గాంధీజీ హత్యాభియోగం విచారణకు వచ్చింది-ఎన్నాళ్ళకెన్నాళ్ళకి! హత్య-హత్యకోసం జరిపిన కుట్ర - విచారింపబడుతున్నాయి.

ఇండియా చరిత్రలో నల్లటి నెత్తురు మరకలు వెదజల్లిన కిరాతకుల విచారణ - యుగపురుషుని హత్యగావించిన మతోన్మాద రాక్షసుల విచారణ - ఎన్నాళ్ళకెన్నాళ్ళకో! విచారణకొచ్చింది.

ఖైదీలకు విచారణలో వారివాదనకు అవకాశాలు కలగజేశారు. వారిరక్షణకు ఒక కమిటీ ఏర్పడి బహిరంగంగానే డబ్బుకూడా వసూలుచేస్తోంది.

విచారణ జరుగుచున్న పద్ధతిచూస్తే ప్రభుత్వం తనకి ఎంత వ్యతిరేకులయినా, ఎంతో న్యాయదీక్షతో ప్రవర్తిస్తోంది అంటారు.

మిస్టర్ భోపట్కార్, సావర్కార్ తరఫున లాయరు, సావర్కారుకు మెత్తనిదిళ్ళు కావాలనిఅడగగానే వారికోరిక అంగీకరించబడింది.

విచారణ ప్రారంభంలో ఫోటోలు తీసుకునేందుకు న్యాయస్థానంలో అవకాశాలు ఈయబడ్డాయి. వందమంది వార్తాహరులు విచారణను ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ఇంతకంటె ఎక్కువగా ఎవరికీ 'పబ్లిసిటీ' జరగదేమో ?......విచారణ ప్రారంభమయింది. జరుగుతోంది. సాక్షులు ఉత్తరసాక్షులు. వాదప్రతివాదాలు. ఇంకా జరుగుతుంది. చివరకు....ప్రతివాదులు (ఖైదీలు) పరిపూర్ణ అవకాశాలను న్యాయచట్టాలనువినియోగించుకున్నాక - చిట్టచివరకు తీర్పు చెప్పబడుతుంది.

కాని ఇండియా అంతటా డజన్లకొద్దీ జైళ్ళలో అనేకమంది మ్రగ్గుతున్నారు. వారి దోషంవారికి తెలియదు. ఎవరూచెప్పలేదు. వారు న్యాయస్థానంలో తమ్ముగురించి చెప్పుకునేందుకు వీలులేదు.

వారు డిటెన్యూలు. వారికిగాడ్సేలాంటి హంతకులకు ఇయ్యబడిన న్యాయరీత్యాబహిరంగ అవకాశాలు లేవు. వారే డిటెన్యూలు.

కొన్నివందలు - కాదు వేలు - ఉన్నారు. పరాయిరాక్షస ప్రభుత్వానికి వ్యతిరేకంగా సరిగా దీనికొరకే- విచారణ లేకుండా డిటెన్యూ పేరిట



అహమ్మద్ అబ్బాస్

బంధింపబడిన దానికి వ్యతిరేకంగా - ఒకప్పుడు పోరాడిన కాంగ్రెసు మంత్రులపాలనలో విచారణలేకుండా రాక్షసంగా డిటెన్యూలు చేయబడ్డారు.

ఈ డిటెన్యూలెవరు ? దొంగలా? పిండారీలా ? హత్యకారులా ? బందిపోటులా ? స్త్రీల అపహరణకు పాల్పడ్డవారా ? దొంగ లాభాలు గడించేవారా ?

వీరెవ్వరూ కాదు

దొంగలు - పిండారీలు - స్త్రీలను అపహరించినవారు - హత్యకార్లు-అందరకీ విచారణావకాశాలు ఉన్నాయి - బహిరంగ రక్షణలున్నాయి - న్యాయ చట్టాలు వర్తిస్తాయి. ఇండియా పాకిస్థాన్ రెంటిలో కూడా...

అయితే మరి ఈ డిటెన్యూలు ఎవరు? వారే! వారే! ఫార్వర్డు బ్లాకిష్టులు - సోషలిస్టులు - కొందరు కాంగ్రెసు వారుకూడా - కార్మిక నాయకులు - రైతునాయకులు - అందరికంటె ఎక్కువమంది కమ్యూనిస్టులు.—

సరిగా ఈ కమ్యూనిస్టుల రక్షణార్థమే - మీరట్ కుట్రకేసు నుంచి వీరివిడుదలకే - యీ కమ్యూనిస్టుల విడుదలకే - యీ కాంగ్రెసువారే రక్షణ నిధులు ప్రోగుచేశారు. రక్షణ కమిటీని ఏర్పాటుచేశారు.

సరిగా ఈ ప్రధానమంత్రే - ఈ పండిట్ నెహ్రూయే - వీరిని సామ్రాజ్యవాదులు ఎదుర్కొన్నప్పుడల్లా - వారికోసం పోరాడాడు.

ఈ కమ్యూనిస్టుల ఆశయం గురించే గాంధీజీ ఇలావ్రాశారు. "లెనిన్ మహాశయునిలాంటి ఆదర్శపురుషుని కృషి ఫలితంగా ప్రతిబింబించిన ఆశయంకోసం, సర్వంత్యాగంజేసి సర్వకాలం వినియోగించి కృషి చేసే లెక్కపెట్టలేనంతమంది స్త్రీ పురుషులు బొల్షివిక్ ఆశయానికి అండగా ఉన్నారు. దానికై కృషిచేస్తున్నారు......

(మిగతా 12 వ పేజీలో)

Edited by S. V. NARASAIAH - Printed & Published by N. V. Narayana from Navayuga office, Main Road, Kottapet. Guntur, and Printed at Abhyudaya Press, Bezwada.